News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :169 | ఖమ్మం | సోమవారం, ఆగస్టు 4, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణదారులపై "ఎర్రఇటుక భారం"

## ఆకాశాన్ని అంటిన ఇటుకల ధరలు

సి కె న్యూస్,తిరుమలాయపాలెం: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నేపథ్యంలో,తిరుమలాయపాలెం మండలంలో ఎర్ర ఇటుక ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని అంటాయి. మండలంలోని 40 గ్రామపంచాయతీలకు కాను, ఒక్కొక ఇంటికి రూ.5లక్షల రూపాయలు కేటాయిస్తూ.. సుమారు 750-800 వరకు ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గత ప్రభుత్వం హయాంలో.. సొంత నిర్మాణాలు,ప్రైవేట్ కన్స్ట్రక్షన్స్ తోపాటు, డబుల్ బెడ్రూమ్స్ మినహాయిస్తే..గడిచిన 10ఏండ్లల్లో గత ప్రభుత్వం అర్హులకు స్వయంగా అందించిన ఇంటి నిర్మాణాలు జరగలేదు. ప్రస్తుత ప్రభుత్వం,గ్రామాలలో ప్రజా ప్రతిపాదికన బట్టి ఒక్కో గ్రామానికి సుమారు 10-45 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది.ఇదే అదునుగా భావించిన ఎర్రఇటుక బట్టీల వ్యాపారస్తులు, ఒక్కసారిగా ఇటుక రేట్లు పెంచేసి, ఇందిరమ్మ ఇంటి నిర్మాణ దారులపై మరింత భారం మోపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముందు,ట్రాక్టర్ ట్రక్కు ఇటుక రూ.12,000-12,500 అమ్మగా,అదే ట్రాక్టర్ ట్రక్కు ఇటుక ఇప్పుడు రూ.16000-16500గా పెంచి అమ్ముతూ..ఇటిక వ్యాపారస్తులు అందినకాడికి దండుకుంటున్నారు. దీంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణదారులకు మరింత భారం అవుతుందని వాపోతున్నారు. దీంట్లో కొసమెరుపు ఏంటంటే, ఇప్పటికే మండలంలో కొన్ని బట్టీల్లో తయారు చేసినా ఇటికలు అయిపోగా,మిగిలిన బట్టీల వ్యాపారస్తులు మళ్ళీ ఇటుక రేటు పెంచే ప్రమాదం లేకపోలేదని ఇందిరమ్మ ఇంటి నిర్మాణం దారులు ఆందోళన చెందుతున్నారు. కావున అధికారులు స్పందించి,అధికరేట్లు నియంత్రించాలని కోరుతున్నాం.

## బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న లొల్లి...

### కవిత, జగదీశ్ రెడ్డి మధ్య మాటల తూటాలు!

### బీఆర్ఎస్‌లో తారాస్థాయికి చేరిన నేతల మధ్య విభేదాలు

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు
- జగదీశ్ రెడ్డి ఓ 'లిల్లిపుట్' అని, కేసీఆర్ లేకపోతే ఆయనెవరని వ్యాఖ్య
- తనపై కొందరు పార్టీ నేతలే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపణ
- కవిత వ్యాఖ్యలకు జగదీశ్ రెడ్డి ఘాటుగా బదులు, సెటైర్లు
- కేసీఆర్ శత్రువుల మాటలను కవిత వాడుతున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపణ



బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై పరోక్షంగా విరుచుకుపడ్డారు. జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్' అంటూ సంబోధించిన కవిత, కేసీఆర్ నీడలో బతికే ఆయనకు సొంత అస్తిత్వం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనిపై జగదీశ్ రెడ్డి కూడా అంతే స్థాయిలో స్పందిస్తూ సెటైరికల్ కౌంటర్ ఇచ్చారు.
ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన కవిత, తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న అనుచిత వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని కొందరు ముఖ్య నేతల హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. "పార్టీలోని ఒక అగ్రనేత ప్రోద్బలంతోనే నాపై ఇలాంటి వ్యాఖ్యలు చేయిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నేతలు ఎవరూ దీనిపై మాట్లాడటం లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డిని ఉద్దేశిస్తూ, "కేసీఆర్ అనే నీడ లేకపోతే మీరెవరు? నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేశారు. తర్వాత పార్టీలో చేరిన ఓ చిన్న నేత కూడా నా విశ్వసనీయతను ప్రశ్నించే స్థాయికి వచ్చారు" అని మండిపడ్డారు.

వివరాలు 2లో..

## బనకచర్లను అడ్డుకునేందుకు ఎంతవరకైనా వెళతాం

- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామన్న తెలంగాణ
- ఇది విభజన చట్టానికి విరుద్ధమంటున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాయలసీమకు నీటి తరలింపును సహించేది లేదని స్పష్టీకరణ
- అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని వెల్లడి
- గోదావరిపై కొత్త ప్రాజెక్టులతో హక్కులు కాపాడుకుంటామని హామీ



:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈ ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుని తీరుతామని, తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు ఎంతవరకైనా వెళతామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం

వివరాలు 2లో..

## యూపీలో ఘోర ప్రమాదం... కాలువలోకి దూసుకెళ్లిన కారు... 11 మంది మృతి



- ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- సరయూ కాలువలోకి దూసుకెళ్లిన భక్తుల వాహనం
- ఈ ఘటనలో 11 మంది దుర్మరణం, నలుగురికి గాయాలు
- మృతుల కుటుంబాలకు సీఎం యోగి రూ. 5 లక్షల పరిహారం
- ప్రధాని మోదీ రూ. 2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటన

ఉత్తరప్రదేశ్‌లో ఆదివారం నాడు ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెలుతున్న ఒక వాహనం అదుపుతప్పి కాలువలో పడటంతో 11 మంది

వివరాలు 2లో..

## కేసీఆర్ వల్లే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు చేపట్టింది



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణ
- రాయలసీమను రతనాల సీమ చేస్తానన్న కేసీఆర్‌ను గుర్తుచేసిన వైనం
- తెలంగాణ ప్రయోజనాలను కేసీఆర్ విస్మరించారని తీవ్ర విమర్శ
- నిజామాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యలు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి, పొరుగు రాష్ట్రానికి లబ్ధి చేకూర్చేలా కేసీఆర్ వ్యవహరించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గోదావరిలో 3 వేల టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయి, వాటిని ఏపీ వాడుకోవచ్చు" అని గతంలో కేసీఆరే స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణను పక్కనపెట్టి, రాయలసీమను

వివరాలు 2లో..

## ఎన్నికల సంఘం పిలుపు... ఢిల్లీకి కేటీఆర్ బృందం



- ఆగస్టు 5న ఈసీఐ సమావేశానికి హాజరుకానున్న బీఆర్ఎస్
- కేటీఆర్ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లనున్న ప్రతినిధి బృందం
- ఎన్నికల సంస్కరణలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై చర్చ
- బీఆర్ఎస్ పెండింగ్ వినతులపైనా చర్చించే అవకాశం
- ఓటర్ల జాబితా సవరణ వివాదం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత

వివరాలు 2లో..

## టాలీవుడ్‌లో సమ్మె సైరన్.. నేటి నుంచి నిలిచిపోనున్న షూటింగ్‌లు!

- నేటి నుంచి టాలీవుడ్‌లో సినిమా షూటింగ్‌లు బంద్
- వేతనాలు 30 శాతం పెంచాలని సినీ కార్మికుల ఫెడరేషన్ డిమాండ్
- పెంచిన జీతాలు రోజువారీగా చెల్లించాలని మరో షరతు
- ఐదేళ్లుగా వేతనాలు పెంచలేదని కార్మికుల ఆరోపణ
- నిర్మాతలతో చర్చలు విఫలమవడంతో సమ్మె నిర్ణయం
- ప్రముఖ సినిమాల చిత్రీకరణపై తీవ్ర ప్రభావం




తెలుగు చలనచిత్ర పరి శ్రమలో మళ్లీ సమ్మె సైరన్ మోగింది. వేతనాల పెంపు కోసం సినీ కార్మికులు సమ్మెకు పిలుపు నిచ్చారు. దీంతో సోమవారం నుంచి టాలీవుడ్‌లో అన్ని సినిమా షూటింగ్‌లు నిలిచిపోనున్నాయి.

వివరాలు 2లో..

## మా ప్రాంతంలోకి అడుగుపెడితే ఊరుకోం.. ట్రంప్‌కు బలూచిస్తాన్ లీడర్ వార్నింగ్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్?కు బలూచిస్తాన్ నాయకుడు మీర్ యార్ బలూచ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్తాన్ లో భారీ చమురు, సహజ వాయువు ఫ్యాక్టరీ పెడతామంటున్నారు.. ట్రంప్ ఆ ప్రాంతంలో అడుగుపెట్టవద్దని హెచ్చరించాడు. చమురు, గ్యాస్, లిథియం ,యురేనియం వంటి వనరులు పాకిస్తాన్‌కు చెందినవి కాదు, బలూచిస్తాన్‌కు చెందినవని తేల్చి చెప్పారు. ఇటీవల పాకిస్తాన్‌లో భారీ చమురు ,సహజ వాయువు కర్మాగారాన్ని స్థాపించాలనే తన ఆసక్తి గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించగా..ఈ వ్యాఖ్యలపై స్పందించిన బలూచి

వివరాలు 2లో..

## తెలంగాణ అభివృద్ధి మోడల్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

ఏఐసీసీ తెలంగాణ ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర ఖానాపూర్ చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మీనాక్షి నటరాజన్. తెలంగాణ అభివృద్ధి మోడల్ దేశానికి ఆదర్శమని... నిరుపేదల, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతోందని అన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని అన్నారు. ఆదివాసీలకు జల్, జంగల్, జమీన్ పై హక్కులు కల్పించింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. నెహ్రూ నుండి రాజీవ్ గాంధీ వరకు ఆదివాసీల సంక్షేమం కోసం పాటుపడ్డారని అన్నారు.ఇందిరా గాంధీ అదివాసీలను ప్రేమించేవారని.. ఇందిరా

వివరాలు 2లో..



# ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, దాని ప్రభావంపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ఏఐ రాకతో పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి కొన్ని ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన అంగీకరించారు. అయితే, ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ ఒక గొప్ప వరంగా మారుతుందని, అనేక రంగాల్లో ఉత్పాదకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.
ప్రస్తుతం ఏఐ సామర్థ్యాలపై మాట్లాడుతూ, టెలిసేల్స్, టెలి సపోర్ట్ వంటి పనులతో పాటు సాధారణ కోడింగ్ టాస్క్‌లను కూడా ఏఐ సమర్థవంతంగా నిర్వహించగలదని బిల్ గేట్స్ పేర్కొన్నారు. అయితే, అత్యంత సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను ఎదుర్కొనే స్థాయికి ఏఐ ఇంకా చేరుకోలేదని స్పష్టం చేశారు. ఈ స్థాయికి చేరడానికి ఒకట్రెండు సంవత్సరాలు పడుతుందా లేక దశాబ్ద కాలం పడుతుందా అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన వివరించారు.ఏఐ పరిశోధనలో కనిపిస్తున్న వేగవంతమైన పురోగతి తనను ఆశ్చర్యపరిచిందని గేట్స్ తెలిపారు. ముఖ్యంగా అల్ప ఆదాయ దేశాలలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ఉత్పాదకతను పెంచడానికి ఏఐకి అపారమైన అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సరైన పద్ధతిలో వినియోగిస్తే, ఏఐ మానవాళి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. గతంలో పరిశ్రమల్లోకి రొబోటిక్ ఆర్మ్స్ వచ్చినప్పుడు బ్లూ-కాలర్ ఉద్యోగాలపై ఎలా ప్రభావం పడిందో, ఇప్పుడు ఏఐ రాకతో వైట్-కాలర్ ఉద్యోగాలపై అలాంటి ప్రభావమే ఉంటుందని ఆయన పోల్చారు. ఈ మార్పులకు అనుగుణంగా ప్రపంచం సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

## బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న లొల్లి...
## కవిత, జగదీశ్ రెడ్డి మధ్య మాటల తూటాలు!

- మొదటి పేజి తరువాయి
తనను ఒంటరిని చేసి, పక్కన పెట్టాలని చూస్తున్నారని, అయితే కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని, చేసిన వారికి తగిన ఫలితం దక్కుతుందని కవిత అన్నారు. కొద్ది నెలల క్రితం కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ అయిన నాటి నుంచి కవిత అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. "కేసీఆర్ ఒక దేవుడు, కానీ ఆయన చుట్టూ రాక్షసులు చేరారు" అని ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**కవిత వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి స్పందన**
కవిత చేసిన తీవ్ర వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కూడా ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. "నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లు. కేసీఆర్ శత్రువులైన రేవంత్, రాధాకృష్ణ లాంటి వారు నా గురించి మాట్లాడిన మాటల్ని ఆమె మరొక్కసారి వల్లె వేసేందుకు చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నా" అంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# ఎన్నికల సంఘం పిలుపు...
# ఢిల్లీకి కేటీఆర్ బృందం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీ పర్యటనకు సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఏర్పాటు చేసిన కీలక సమావేశంలో పాల్గొనేందుకు ఈ బృందం ఢిల్లీకి వెళ్లనుంది. రాజకీయ పార్టీలతో ఈసీఐ నిర్వహించనున్న ఈ భేటీ ఆగస్టు 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో జరగనుంది.
ఈ సమావేశానికి హాజరుకావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం కార్యదర్శి అశ్వనీ కుమార్ మోహల్ అధికారికంగా లేఖ పంపారు. తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కూడా బీఆర్ఎస్ అధ్యక్షుడికి సమాచారం అందించారు. కేటీఆర్ నాయకత్వంలోని ఈ బృందంలో పార్టీ సీనియర్ నేతలు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండనున్నారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేత కేఆర్ సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు.
ఈ సమావేశంలో ప్రధానంగా ఎన్నికల సంస్కరణలు, వివిధ పార్టీలు సమర్పించిన వినతులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) వంటి కీలక అంశాలపై చర్చ జరగనుంది. బీఆర్ఎస్ పార్టీ గతంలో ఇచ్చిన వినతులు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది.దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ముఖ్యంగా బిహార్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) డ్రైవ్‌పై వివాదం నడుస్తున్న తరుణంలో ఈ భేటీ జరగడం గమనార్హం. ఇదే అంశంపై కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు పార్లమెంటు ఉభయ సభలను స్తంభింపజేస్తూ, చర్చకు పట్టుబడుతున్నాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ వ్యవహారంపై ఆగస్టు 5న బెంగళూరులో నిరసన చేపట్టనున్నారు. ఈ రాజకీయ పరిణామాల మధ్య బీఆర్ఎస్ బృందం ఈసీఐ సమావేశానికి హాజరుకావడం ఆసక్తికరంగా మారింది.

# బనకచర్లను అడ్డుకునేందుకు ఎంతవరకైనా వెళతాం

- మొదటి పేజి తరువాయి
చేశారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టానికి పూర్తిగా విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.
రామగుండం నియోజకవర్గంలో రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు ఉద్దేశించిన బనకచర్ల ప్రాజెక్టును తమ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, దీనిని నిలువరించేందుకు అన్ని చట్టపరమైన మార్గాలను అనుసరిస్తామని ఆయన వివరించారు. ఇప్పటికే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఈ విషయంపై చర్చించామని, అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తామని తేల్చిచెప్పారు.
తెలంగాణ జల హక్కులను కాపాడటంలో తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి నదిపై ఇచ్చంపల్లితో పాటు ఇతర కొత్త ప్రాజెక్టులను నిర్మించి, గోదావరి బేసిన్‌లోని ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళితే, దానిని కచ్చితంగా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ ప్రాజెక్టుపై పూర్తి వివరాలతో ఈ నెల 30న ప్రజాభవన్‌లో ఒక ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు.

# మా ప్రాంతంలోకి అడుగుపెడితే ఊరుకోం..
# ట్రంప్‌కు బలూచిస్తాన్ లీడర్ వార్నింగ్

- మొదటి పేజి తరువాయి
తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం %శ%లో ట్రంప్ కు వార్నింగ్ ఇస్తూ ఓ పోస్ట్ షేర్ చేశారు. ఆ ప్రాంతంలోని విస్తారమైన చమురు,ఖనిజ వనరులున్న మాట నిజమే.. ట్రంప్ వేసినా అంచనా కరెక్టే.. అయితే ఈ వనరుల భౌగోళిక యాజమాన్యం గురించి ట్రంప్ ప్రభుత్వం తప్పుదారి పట్టిందని మీర్ యార్ బలోచ్ సెటైరికల్ రాశారు. ట్రంప్ కు పాకిస్తాన్ తప్పుడు సమాచారం అందించింది.. ముమ్మాటికీ ఆ వనరులున్న ప్రాంతం బలూచిస్తాన్ లోనిది అని మీర్ యార్ బలూచ్ స్పష్టం చేశారు.
చమురు, సహజ వాయువు, రాగి, లిథియం, యురేనియం ,అరుదైన భూమి ఖనిజాల నిల్వలు పాకిస్తాన్ పంజాబ్ ప్రాంతంలో లేవు..కానీ అవి పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించిన స్వతంత్ర దేశం బలోచిస్తాన్‌లో ఉన్నాయని బలూచ్ చెప్పారు. రాజకీయ ,ఆర్థిక లాభంకోసం బలూచిస్తాన్ సంపదను కొల్లగొట్టేందుకు చేసిన ఉద్దేశపూర్వక ప్రయత్నం అని బలూచ్ అన్నారు.

# టాలీవుడ్‌లో సమ్మె సైరన్..
# నేటి నుంచి నిలిచిపోనున్న షూటింగ్‌లు!

- మొదటి పేజి తరువాయి
తమ డిమాండ్లు నెరవేర్చే వరకు విధులకు హాజరుకాబోమని తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ స్పష్టం చేసింది. ఫెడరేషన్ నాయకులు తమ ప్రధాన డిమాండ్లను మీడియా ముందుంచారు. కార్మికుల వేతనాలను తక్షణమే 30 శాతం పెంచాలని వారు కోరుతున్నారు. అంతేకాకుండా, పెంచిన వేతనాలను ఏ రోజుకు ఆ రోజే చెల్లించాలని మరో కీలకమైన షరతు విధించారు. ఈ నిబంధనలకు అంగీకరించిన నిర్మాతలకు చెందిన సినిమా పనుల్లో మాత్రమే తాము పాల్గొంటామని తేల్చిచెప్పారు. ఈ మేరకు ఇప్పటికే తెలుగు ఫిలిం ఛాంబర్ కు సమ్మె నోటీసు అందజేశారు.పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రస్తుత వేతనాలతో జీవించడం కష్టంగా మారిందని, అందుకే వేతనాల పెంపు తప్పనిసరి అని కార్మిక సంఘాల నేతలు చెబుతున్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలు దఫాలుగా నిర్మాతలతో జరిపిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకే మొగ్గు చూపినట్లు తెలిపారు.ప్రస్తుతం టాలీవుడ్‌లో పలు భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు అనేక సినిమాలు సెట్స్‌పై ఉన్నాయి. ఈ ఆకస్మిక సమ్మె కారణంగా షూటింగ్‌లతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఆగిపోనున్నాయి. దీనివల్ల నిర్మాతలకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని సినీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సమస్య పరిష్కారానికి నిర్మాతల మండలి, ఫెడరేషన్ మధ్య త్వరలోనే చర్చలు జరిగే అవకాశం ఉంది.

## కేసీఆర్ వల్లే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు చేపట్టింది

- మొదటి పేజి తరువాయి
రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆయన మాటలతోనే ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకు వెళ్లిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

- మొదటి పేజి తరువాయి
వీడియోను 'ఎక్స్' ప్లాట్‌ఫారమ్‌లో పోస్టు చేసింది. కాగా, చిత్ర పరిశ్రమలోని సమస్యలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని చిరంజీవి కలిశారనే ప్రచారం జరుగుతోంది. తాజాగా, తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ సమ్మెకు పిలుపునిచ్చిన సమయంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించకుంది.

## యూపీలో ఘోర ప్రమాదం... కాలువలోకి దూసుకెళ్లిన కారు... 11 మంది మృతి

- మొదటి పేజి తరువాయి
ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన గోండా జిల్లాలో జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రమాదంలో మరో నలుగురు గాయపడ్డారు.
మోతిగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిహగావ్ గ్రామానికి చెందిన 14 మంది ఒక బొలెరో వాహనంలో ఖర్గుపూర్‌లోని పృథ్వీనాథ్ ఆలయానికి పూజల కోసం బయలుదేరారు. మార్గమధ్యంలో వీరి వాహనం సరయూ కాలువలోకి దూసుకెళ్లింది. వాహనం నీటిలో మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కొందరు గ్రామ పెద్దకు విషయం చేరవేశారు.సమాచారం అందుకున్న ఇటియాథోక్ పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నీటిలో మునిగిపోయిన వాహనం నుంచి మృతదేహాలను వెలికితీశారు. మృతులలో పురుషులు, మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. ఈ దుర్ఘటనపై జిల్లా ఎస్పీ వినీత్ జైస్వాల్ మాట్లాడుతూ, "ఆలయానికి వెళుతుండగా బొలెరో వాహనం కాలువలో పడిపోవడంతో 11 మంది మరణించారు. స్వల్ప గాయాలతో బయటపడిన నలుగురిని రక్షించి జిల్లా ఆసుపత్రికి తరలించాం" అని తెలిపారు.ఈ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు తలా రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం అందిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

## కొడాలి నానికి విశాఖ పోలీసుల నోటీసులు.. మరోకేసు నమోదు

- మొదటి పేజి తరువాయి
ఈ నోటీసులలో ఆదేశించారు.వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన కొడాలి నాని మూడేళ్ల పాటు చంద్రబాబు, లోకేశ్ లను అసభ్యకరరీతిలో దుర్భాషలాడారని అంజనప్రియ ఆరోపించారు. ఓ మహిళగా ఆ తిట్లను భరించలేకపోయానని 2024లో విశాఖ త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐటీ యాక్టు U/s 353(2), 352, 351(4) సెక్షన్ల కింద సి.ఐ రమణయ్య అప్పట్లో కేసు నమోదు చేశారు.తాజాగా ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఆదివారం కృష్ణా జిల్లా గుడివాడలోని కొడాలి నాని ఇంటికి వెళ్లిన పోలీసులు విచారణకు రావాలని 41 సీఆర్‌పీసీ నోటీసులు అందజేశారు.

## తెలంగాణ అభివృద్ధి మోడల్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

గాంధీకి పునర్జన్మ ఉంటే అదివాసీగా పుట్టాలని కోరుకున్నారని అన్నారు.రుణమాఫీ చేసి రైతులకు భరోసానించామని అన్నారు. నిరుపేదలు, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ సర్కార్ పాటుపడుతోందని అన్నారు. పోడు భూములకు హక్కులిచ్చామని.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తున్నామని అన్నారు.రాబోయే రోజుల్లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం అమలు చేస్తామని అన్నారు మీనాక్షి నటరాజన్.

## బాపట్ల జిల్లాలో ఘోరం.. క్వారీలో బండరాళ్లు పడి ఆరుగురు మృతి

- మొదటి పేజి తరువాయి
క్వారీలో పని చేస్తుండగా అకస్మాత్తుగా బండరాళ్లు కిందపడ్డాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. దీంతో ఆరుగురు కార్మికులు రాళ్ల కింద పడి నలిగిపోయారని వివరించారు. చనిపోయిన వారంతా ఒడిశాకు చెందిన వారని అధికారులు వివరించారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

## సీఎం రేవంత్‌తో చిరంజీవి భేటీ.. ఇంటికి వెళ్లి మరీ చిరు కలవడం వెనుక...



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో మాజీ కేంద్ర మంత్రి, సినీ నటుడు చిరంజీవి భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్?లోని సీఎం రేవంత్ నివాసానికి వెళ్లి చిరంజీవి భేటీ కావడంతో అటు సినీ, ఇటు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డితో చిరంజీవి మర్యాదపూర్వకంగానే భేటీ అయినట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ భేటీ వెనుక ఎలాంటి రాజకీయ కారణాలు లేవని తెలిసింది. సీఎం రేవంత్?తో ఉన్న సాన్నిహిత్యం మూలానే చిరంజీవి కలిశారని సమాచారం. సీఎం రేవంత్?తో కలిసి చిరంజీవి గతంలో కూడా పలు కార్యక్రమాల్లో భాగమయిన సంగతి తెలిసిందే.హైదరాబాద్?లోని జూబ్లీహిల్స్?లోనే చిరంజీవి నివాసం కూడా ఉంది. తన ఇంటి పునరుద్ధరణ పనులను క్రమబద్ధీకరించాలని నటుడు చిరంజీవి పెట్టుకున్న అప్లికేషన్‌ను చట్టప్రకారం నాలుగు వారాల్లోగా పరిష్కరించాలని జీహెచ్ఎంసీని హైకోర్టు ఇటీవల ఆదేశించిన విషయం విదితమే. ఇంటి పునరుద్ధరణలో భాగంగా రిటైన్ వాల్ నిర్మాణం చేశామని, దీని క్రమబద్ధీకరణకు జూన్ 5న దరఖాస్తు చేసుకోగా జీహెచ్ఎంసీ వద్ద పెండింగ్‌లో ఉందని చర్యలు తీసుకునేలా ఆర్డర్ ఇవ్వాలని హీరో చిరంజీవి పిటిషన్ వేశారు.
దీనిపై న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి ఇటీవల విచారణ పూర్తి చేసి పై విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. 2002లో గ్రౌండ్, మరో రెండంతస్తుల నిర్మాణానికి అనుమతి తీసుకుని నిర్మించాక పునరుద్ధరణలో భాగంగా ముందస్తు జాగ్రత్త చర్యగా అనుమతులు తీసుకున్నట్టు న్యాయవాది వివరించారు. దీనిపై జీహెచ్ఎంసీ న్యాయవాది స్పందిస్తూ.. చట్టప్రకారం దరఖాస్తుపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం.

రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 3. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ సమక్షంలో ఇంటింటికి బిజెపి పార్టీ కార్యకర్తలు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ మోడీ ప్రభుత్వంలో వచ్చిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు వివరిస్తూ మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ వికాసంతోనే సాధ్యమని దేశ రక్షణకు దేశ అభివృద్ధికి బిజెపితోనే సాధ్యమని కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అనేకం వస్తున్నాయని సంక్షేమ పథకాలు ఇంటింటికి తిరుగుతూ వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ జిల్లా నాయకులు చందాగుప్త కొప్పుల యాదిరెడ్డి కందుల తానేష్ గౌడ్ మంద నరసింహ పోలు నాగయ్య నాగరాజు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆర్టిఐ కమిషనర్ శ్రీనివాస్.




- ఆర్.టి.ఐ ఫిర్యాదులను పరిశీలన.
- ఫిర్యాదులపై తక్షణ సమాచారం అందించాలి.
- ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించాలి.
- ఆర్టిఐ 15 అంశాలను చార్ట్ పై ప్రదర్శించాలి.

సి కె న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు, తిరుమలాయపాలెం,ఆగష్టు 3:ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాస్ అన్నారు..తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఆర్టిఐ ద్వారా వచ్చిన ఫిర్యాదులను,అమలును ఆయన పర్యవేక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ చట్టం ప్రకారం, పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కు ఉన్నదని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు.ఆస్పత్రి సిబ్బంది రోగులకు అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది, ఖాళీల వివరాలు సమర్పించాలన్నారు.ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రి అయినప్పటికీ మౌలిక సదుపాయాల విషయంలో లోపాలు ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆయన దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అమలు చేయాల్సిన విషయాలు కూడా వారి దృష్టికి తీసుకొచ్చారని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్ట ద్వారా అమలు చేయవలసిన 15 అంశాలను ఆసుపత్రిలో చార్ట్ పై ప్రదర్శించాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం వారికి కావలసిన సమాచారం అందించాలని ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశారు. వారి దగ్గరికి రెండు ఆర్టిఐ ఫిర్యాదులు మాత్రమే వచ్చాయని వారికి సమాచారం ఇచ్చామని ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారన్నారు.ప్రజలకు సకాలంలో సమాచారం అందేలా చూడటానికి, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించాలని ఆయన అన్నారు.

# అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ముత్యాలమ్మ గుడి బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే.

- విరాళం అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.
- ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 3.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ముత్యాలమ్మ గుడి బోనాల వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం గ్రామంలోని ప్రజలను అందరిని కలిసి ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ముత్యాలమ్మ గుడికి విరాళంగా 10000 రూపాయలు జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అందజేసినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

- పాల్గొన్న మండల నాయకులు ఎన్ ఎస్ యు ఐ.నాయకులు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 3.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వలిగొండ మండల కేంద్రంలోని తన స్వగృహంలో ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు బత్తిని సహదేవ్, నూతి రమేష్, ఊలిపే మల్లేశం, జక్క జంగారెడ్డి, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, కొండూరు ఆంజనేయులు, కొండూరు సాయి, చిలుకూరి సత్తిరెడ్డి, కొండూరు భాస్కర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ 2వ స్టేట్ మేట్ లో ఎస్ఐ గంజి స్వప్నకు మూడు మెడల్స్.







- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడో స్థానం.
- అభినందన తెలిపిన అధికారులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 03, తెలంగాణ 2వ స్టేట్ మీట్ లో 2025 పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడవ స్థానం లభించింది. ఈ పోటీలలో భద్రాచలం ఎస్సై గంజి స్వప్న మూడు మెడల్స్ సాధించారు. (రెండు సిల్వర్ మెడల్స్, ఒకటి (బ్రాస్ మోడల్) క్రైమ్ ఇన్వెస్టిగేషన్ మరియు క్రిమినల్ లా (రిటన్ టెస్ట్), ఫోరెన్సిక్ సైన్స్ (రిటన్ టెస్ట్) , సైంటిఫిక్ అండ్ ఇన్వెస్టిగేషన్ (ఐఓ ఫోటోగ్రఫీ) లో పోటీలలో మెడల్స్ సాధించారు. అదే విధంగా జూలై నెలలో వరంగల్ లో జరిగిన జోనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా అధికారులు పలువురు స్వప్నకు అభినందనలు తెలిపారు. స్టేట్ లెవెల్ లో మూడు , జోన్ లెవల్ లో రెండు మెడల్స్ సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా త్వరలో జరిగే నేషనల్ స్థాయి 69వ యూపీ నేషనల్ మీట్ లో ఎస్సై గంజి స్వప్న పాల్గొననున్నారు.

# అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ముత్యాలమ్మ గుడి బొడ్రాయి బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

- ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 3. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ముత్యాలమ్మ గుడి బోనాల వేడుకల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామంలోని ప్రజలను అందరిని కలిసి ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా బొడ్రాయి గ్రామ దేవతల పండుగకు విరాళంగా 10000 రూపాయలు జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అందజేసినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్ సున్నం రాజయ్య..





ఆదర్శ ప్రజా ప్రతినిధి కామ్రేడ్స్ సున్నం రాజయ్య...

ఆదివాసీల ఆత్మబంధువు కామ్రేడ్ సున్నం రాజయ్య.

ప్రజా పోరాటాలు, వర్గ పోరాటాలు ముందుకు తీసుకుపోవటమే సున్నం రాజయ్యకు మనమిచ్చే ఘన నివాళి.

సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ప్రదర్శన- వర్ధంతి సభ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 03,ఏజెన్సీ ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు, వర్గ పోరాటాలు ముందుకు తీసుకుపోవడమే సున్నం రాజయ్యకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జె రమేష్ లు పిలుపునిచ్చారు.. మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 5వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. ముందుగా సున్నం రాజయ్య స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎం.బి. నర్సారెడ్డి లు సున్నం రాజయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో నాయకులు మాట్లాడారు. భద్రాచలం నియోజకవర్గం లో మారుమూల గిరిజన గ్రామాలు అభివృద్ధి కోసం కామ్రేడ్ సున్నం రాజయ్య నిరంతరం పరితపించారని అన్నారు. నిస్వార్థ ప్రజా సేవకుడు కామ్రేడ్స్ సున్నం రాజయ్య అన్నారు. సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా భద్రాచలం నియోజకవర్గం సమస్యలతోపాటు సమస్త ప్రజలు, కార్మిక, ఉద్యోగ వర్గాల సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో విద్యా, వైద్యం,మౌలిక సదుపాయాల కొరకు, పోడు భూముల పట్టాల సాధన కోసం ఎనలేని కృషిచేసిన ఆదివాసి ఆత్మ బంధువు సున్నం రాజయ్య అని అన్నారు. నేటి యువతకు సున్నం రాజయ్య జీవితం ఆదర్శప్రాయం అని అన్నారు. నేడు భద్రాచలం నియోజకవర్గం సొంతం, స్వార్థం తప్ప ప్రజలు బాధలు పట్టని ప్రజా ప్రతినిధులు, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించని వారు నేడు ప్రజాప్రతినిధులుగా ఉండడం మన దౌర్భాగ్యం అని అన్నారు. నేడు దేశంలో మతోన్మాద శక్తులు కార్పొరేట్ శక్తులతో కలిసి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవశ్యకత మన మీద ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు వర్గ పోరాటాలు ముందుకు తీసుకుపోవడమే రాజయ్య గారికి ఇచ్చే ఘన నివాళి అని వారు అన్నారు. ఈ సభలో పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎంబి నర్సారెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకిరికంటి నాగరాజు యు జ్యోతి, కుంజ శ్రీనివాస్, జీవనజ్యోతి, బి కుసుమ, ఎస్ అజయ్ కుమార్,కోరాడ శ్రీనివాస్, సంద్రా భూపేంద్ర, కొలగాని రమేష్, ఎస్. . డి. ఫిరోజ్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ కుమార్, అధ్యక్షులు ఆది, ప్రజానాట్యమండలి నాయకులు గౌతమి, డి మాధవరావు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్, దుమ్ముగూడెం మండల నాయకులు బుల్లి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు..

# మద్యం షాపులను ఉంచి బెల్ట్ షాపులను తొలగించాలి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 03,దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఏఎంసీ కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశం గడిదేసి సాగర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత ప్రజా సంఘం జిల్లా నాయకులు అల్లాడి జయరాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వానికి ఆదాయం వచ్చే బారు షాపులు ఉండాలని బెల్టు షాపులు ఎత్తివేసి బార్ షాపులను నిర్మించాలని ఆయన అన్నారు బార్ షాపులలో ప్రతి ఒక్క బ్రాండ్ దొరికే విధంగా ఉండాలని అది ప్రజలకి అందుబాటులో ఉండే ప్రతి ఒక్క మద్యం కూడా బార్ షాపుల్లో ఉండాలని అలాగ ఉంటే ఎవరికి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ చీకటి దసింబాబు హుస్సేన్ శ్యాము గడిదేసి సాగర్ నాగ బాబు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన లారీ యజమానుల సంఘం ఎన్నికలు....!



సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం లారీ యూనియన్ ఆఫీస్ లో జరిగాయి ఇప్పటికే అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు ఇద్దరు జాయింట్ సెక్రటరీలు పదవులు ఏకగ్రీవం కాగా మరో ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పదవి కోసం జరిగిన ఎన్నికల పోటీలో ప్రధాన కార్యదర్శిగా బోయ శ్రీను ఉపాధ్యక్షుడు గా ఇండిపెండెంట్ అభ్యర్థి పొట్లపల్లి సర్వయ్య పై తేజావత్ వీరన్న 78 ఓట్లతో విజయం సాధించారు నాలుగు కీలక పదవులతో పాటు ఎనిమిది మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్ల పదవులు

ఇంతకు ముందే ఏకగ్రీవయ్యాయి ఇందులో అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి ఉపాధ్యక్షుడిగా బి శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీగా మస్తాన్ వలి మహమ్మద్ అలీమ్ తో పాటు ట్రెజరర్ గా చంద్ర సీతారాం తో పాటు మరో ఎనిమిది మందిని ఈసీ మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# అక్రమంగా మా భూమిని ఆక్రమించి మాపై దాడులు చేస్తున్నారు.

- మహిళ అని చూడకుండా మాపై దురుసుగా ప్రవర్తించిన స్థానిక ఎస్సై, తహసిల్దార్.
- మాకు న్యాయం చేయాలని కోరితే మమ్ములను బెదిరిస్తున్నారు...
- మేకల తండా నివాసి బోడ రాందాస్ బోడ హైమావతి దంపతుల ఆవేదన.

**సి కే న్యూస్,తిరుమలాయపాలెం,ఆగస్టు 3:** అక్రమంగా మా భూమిని ఆక్రమించుకొని మాపై దాడులు చేస్తుండగా న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటే అధికారులు మమ్మల్ని బెదిరిస్తున్నారని బోడ రాందాస్ బోడ హైమావతి దంపతులు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేకల తండా గ్రామ నివాసి బోడా రాందాస్ హైమా దంపతులు వృత్తి వ్యవసాయదారుడు వీరికి పాతర్లపాడు రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 439/3 లో వ్యవసాయ భూమి కలదు ఇట్టి భూమిని గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అదే భూమిపై అదే తండాకు చెందిన బోడ హాట్యా / తండ్రి మంగిత్య మా భూమి పైకి అక్రమంగా వచ్చుచుండగా మేము ఖమ్మం కోర్టులో 2022 సంవత్సరంలో దావా వేసినాము కోర్టు మా భూమి రికార్డులు పరిశీలించి సీరియల్ నెంబర్1487/2022 ద్వారా మాకు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినారు. అప్పటినుండి ఆ భూమి మా స్వాధీనంలో ఉన్నది. అప్పటినుండి మాపై కక్ష పెంచుకున్న సదరు వ్యక్తి మమ్ములను ఏదో విధంగా హింస పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తు ఉన్నాడు. అప్పటినుండి మేము పోలీసులను, మండల రెవెన్యూ తాసిల్దార్, సంప్రదించినాము అయినా మాకు ఎలాంటి న్యాయం జరగకపోగా మార్గమధ్యలో మేము ఆటోలో ఖమ్మంలో వెళుతున్న క్రమంలో వేరే గ్రామాల నుంచి కొంత మంది వ్యక్తులను తీసుకొచ్చి మాపై దాడి చేయడం జరిగింది. అదే క్రమంలో మా చేను వద్దకు జెసిబి ని తీసుకెళ్లి చేను చుట్టూ ఉన్న చెట్లను కూడా బాగు చేయడం జరిగింది మాకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్కు రాగా మహిళని అని కూడా చూడకుండా ఎస్సై మాతో దురుసుగా ప్రవర్తించిందని బాధితురాలు తెలపడం జరిగింది. మండల తహసిల్దారు నాకు ఫోన్ చేసి మీరు మండల్ ఆఫీస్ కి వచ్చి సెటిల్ చేసుకోకపోతే హట్యా నాయక్ కు నేను భూమి పట్టా చేస్తానని నన్ను ఫోన్ లో బెదిరించడం జరిగిందని బాధితురాలు చెప్పడం జరిగింది . నా భూమి నాకు రాకుండా చేస్తూ నా భూమి పైకి నన్ను వెళ్ళనీయకుండా చేస్తూ రౌడీలతో



మాపై దాడి చేస్తూ మా కోర్టులో ఉన్న మాభూమిని అక్రమంగా ఆక్రమించుకొని మాపై పలుదపాలుగా దాడులకు దిగుతూ మమ్ములను వేధిస్తున్నారని మాకు ఎక్కడ న్యాయం జరగకపోగా మీడియాను ఆశ్రయించవలసి వచ్చిందని బాధితురాలు బోడ హేమ తమ ఆవేదనను వెలబుచ్చినారు.

# పోలీసులకు గుప్పెట్లో మన్యం

**వారోత్సల చివరి రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడుగడుగున తనిఖీలు**



**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలం ఛత్తీస్గడ్ రాష్ట్రానికి సరిహద్దు ప్రాంతంగా ఉండడంతో మావోయిస్టు వారోత్సవాల చివరి రోజు కావడంతో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడుగడుగునా తనిఖీలు నిర్వహిస్తున్నారు. గత వారం రోజుల నుంచి పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి వాహనదారున్ని నిశితంగా పరిశీలించడం అనుమానితుల వేలిముద్రలను తీసుకోవడం, ప్రతి లగేజ్ బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించడం, అనుమానితుల వివరాలను సేకరించడం చేస్తున్నారు.

ఆగస్టు మూడో తారీకు వారోత్సవాల చివరి రోజు కావడంతో కడేకల్ దుబ్బగూడం వివిధ ప్రాంతాలలో పోలీసు వారు తనిఖీలు నిర్వహించారు. పేరూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జూలై 28 నుంచి ఆగస్టు మూడో తారీకు వరకు మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాతే వదులుతున్నామని,అలాగే అనుమానితులను ఫింగర్ ప్రింట్ పరికరంతో చెక్ చేస్తున్నామని మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత హక్కులకు భంగం కలిగితే, దాడులకు దిగితే సహించం.

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల హెచ్చరిక
- కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించిన సీనియర్ నాయకులు మండల వీరస్వామి



**సి కె న్యూస్ ప్రతినిధి:** కెవిపిఎస్ ఉద్యమం ఫలితంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం వచ్చిందని, దీనికి కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించడం లేదని, చాలా నిధులు పక్క దారి అయ్యాయని, వీటిపై విచారణ జరిపించాలని, ఇకనైనా దళితులకు కేటాయించిన నిధులు దళితులకే ఖర్చు చేయాలని, బడ్జెట్లో దళితుల వాటా పెంచాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన ఇంకా అభివృద్ధికి నోచుకోలేని స్థితిలో దళితులు ఉన్నారని, ఇంకా వివక్ష, కుల అహంకార దాడులు జరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాలలో గ్రామ బహిష్కరణ చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కుల వివక్షత రూపుమాపాలని, అందరికీ విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని, దళిత బస్తీల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కేపీఎస్ 3 టౌన్ మహాసభ డిమాండ్ చేసింది.

ఈ సభకు సంఘం నాయకులు ఎస్ కే సైదులు, భద్రయ్య, లత అధ్యక్షవర్గంగా వ్యవహరించినారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రుణాలు ఇవ్వాలి. . అన్ని దళిత వాడలల్లో మౌలిక సదుపాయాలు రోడ్లు, మంచినీరు, వీధి దీపాలు సౌకర్యం కల్పించాలి. దళితుల వాడల్లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలి స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలి .మండల అధికారులు విధిగా నెలకు ఒకసారి దళిత వాడలను సందర్శించి సమావేశాలు నిర్వహించాలి.

త్రీ టౌన్ ఏరియా కెవిపిఎస్ మహాసభ డిమాండ్.

త్రీ టౌన్ ఏరియా మున్నేరు వరదలకు గురి అయిన ప్రాంతాలు ఉన్నాయని వారికి ఇండ్ల సౌకర్యం కల్పించాలని, ఇంకా కొన్ని ప్రాంతాలు మురుగు నీటిలో ఉన్నాయని తక్షణమే మున్సిపల్ అధికారులు బస్తీల్లో సర్వే జరిపి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ మహాసభలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, గిరిజన సంఘ నాయకులు భూక్య శ్రీను, సిఐటియు నాయకులు బండారు యాకయ్య, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం త్రీ టౌన్ నగర నూతన కమిటీనీ 24మందితో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్.కే. సైదులు, అధ్యక్షులుగా సరికొండ రాంబాబు, కార్యదర్శిగా ఎచ్చు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా రాంబాబు, రాము, భద్రయ్య, జగదీష్, రాజు ,నరేష్, సహాయ కార్యదర్శులుగా, చంద్రశేఖర్, వెంకటరమణ, లత, శ్రీను, కమిటీ సభ్యులుగా మాలతి, మల్సూర్, ఉపేందర్, వెంకన్న, రమాదేవి, కుమారి, నాగయ్య, రామకృష్ణ, స్వామి, చాందిని ఎన్నికయ్యారు.

# స్పోర్ట్స్ కాంక్లేవ్ సూపర్ హిట్




**సికే న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం క్రీడా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సమన్వయంతో
శనివారం నాడు హెచ్ఐసీసీ నోవా టెల్ లో స్పోర్ట్స్ కాంప్లెవ్ పేరిట నిర్వహించిన సదస్సు విజయవంతం అయింది.

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన క్రీడా విధానం 2025 ను అధికారికంగా విడుదల చేసి జాతీయస్థాయిలో విస్తృతంగా పరిచయం చేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో లెజెండరీ క్రీడాకారులు అభినవ్ బింద్ర అనిల్ కుంబ్లె,పుల్లెల గోపీచంద్ గగన్ నారంగ్ అంజు జార్జి ప్రఖ్యాత క్రీడా విశ్లేషకులు చారు శర్మ తోపాటు వరల్డ్ అథ్లెటిక్స్ కమిటీ వైస్ చైర్మన్ అదిల్లె సుమారివాలా, ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ అధ్యక్షులు కళ్యాణ్ చౌబె, తోపాటు ఫలువు పలువురు ఫెడరేషన్ ప్రతినిధులు మాజీ ఒలంపియన్లు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు తెలంగాణ వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, స్కూల్ గేమ్ ఫెడరేషన్ ప్రతినిధులు మొత్తంగా యావత్ క్రీడా సమాజం ఈ సమావేశానికి హాజరు కావడం

క్రీడారంగా నిష్ణాత్తులు, క్రీడా జర్నలిస్టులు పానల్ డిస్కషన్స్ లో తమ అభిప్రాయాలు తెలియజేయడం తో స్పోర్ట్స్ కాంక్లేవ్ సూపర్ సక్సెస్ అయ్యింది.

సీఎం రేవంత్ చొరవతో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యకు క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తామని పలు సందర్భాల్లో చెప్పినట్లుగా క్రీడల శాఖ బడ్జెట్ను పెంచడం వివిధ క్రీడా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం తెలంగాణ క్రీడా విధానము పటిష్టంగా రూపొందించి అమలు పరుస్తామని ప్రకటించడం గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా క్రీడల కోసం ఇవ్వని సమయాన్ని ఇస్తూ పలు క్రీడా కార్యక్రమాలు ఆయన స్వయంగా పాల్గొనడం తో స్తబ్దుగా ఉన్న క్రీడారంగం ఒక్కసారిగా క్రియాశీలం అయిపోయింది.

క్రీడా విధానం రూపకల్పనపై అనేకసార్లు ఆయన సమీక్షలు చేసి తన ఆలోచనలు అధికారులతో పంచుకున్నారు.

ఎంతో శ్రద్ధతో ఆసక్తితో రూపొందించిన క్రీడా విధానం పకడ్బందీగా అమలు చేయాలన్న సీఎం రేవంత్ ఆలోచన మేరకు రూపొందించబడిన ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ లో పాల్గొనడానికి ఆయన ఢిల్లీలో జరిగిన న్యాయవిభాగం సదస్సు కార్యక్రమాన్ని ముగించుకొని వెంటనే హైదరాబాద్ కు బయలుదేరి రావడం ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం అవుతోంది.

పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు

క్రీడా విధానాన్ని కాగితాలకే పరిమితం చేయకుండా దాన్ని అమలులో అధికారులను కచ్చితంగా శుద్ధి చూపించాలని గతంలో ఆయన ప్రకటించారు. ఇటీవల క్యాబినెట్ నూతన క్రీడా విధానం 2025 ను ఆమోదించడం అందుకు అనుగుణంగా వివిధ వ్యక్తులను క్రీడా సంస్థలను అమలులో భాగం చేస్తూ పలు సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆయన ఇచ్చిన ఆదేశం ఆదేశాల మేరకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

గత 15 రోజులుగా అధికారులు జాతీయస్థాయిలో ఉన్న ప్రముఖ క్రీడాకారులతో ఫెడరేషన్ ప్రతినిధులతో వివిధ సంస్థల ప్రతినిధులతో చర్చించి అర్థవంతంగా స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహించడములో సక్సెస్ సాధించారు.

వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఎం ఓ యూ లు క్రీడారంగంలో మార్పులు తీసుకువస్తాయని క్రీడా సమాజం ఆశిస్తుంది. క్రీడాభివృద్ధిలో పలువురిని భాగస్వామ్యం చేయడం పట్ల పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో క్రీడల అభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

స్పోర్ట్స్ హబ్ గా తెలంగాణ

స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ కోసం 14 మంది క్రీడా ప్రముఖులతో పాలకమండలిని ప్రకటించడం, తెలంగాణలో క్రీడల అభివృద్ధికి తెలంగాణ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్ ( టీఎస్ డిఎఫ్ ) ను ఏర్పాటు చేయడం, జిల్లాలలో క్రీడల అభివృద్ధి కొరకు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉండే క్రూషియల్ ఫండ్స్ నుంచి 10శాతం నిధులు క్రీడల అభివృద్ధికి కేటాయించడం వినూత్నమైన ఆలోచనలు గా క్రీడా వర్గాల నుండి హర్షం వ్యక్తం అవుతోంది

మరిన్ని సదస్సులు

స్పోర్ట్స్ కాంక్లేవ్ సూపర్ హిట్ కావడంతో అదే స్ఫూర్తితో మరిన్ని సదస్సులు నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న క్రీడారంగ మేధావులతో వివిధ సంస్థల ప్రతినిధులతో ఇటువంటి చర్చ గోష్టులు నిర్వహించాలని కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా వివిధ జిల్లా కేంద్రాల్లో కూడా వివిధ సంస్థల సహకారంతో ఇటువంటి సదస్సులు నిర్వహించే ఆలోచనలు అధికారులు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఆగస్టు 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని
నాలుగైదు రోజుల ముందు నుండే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.

దీని విషయంలో అధికారులతో చర్చించి కార్యక్రమాలను ప్రకటిస్తామని ఆయన అన్నారు.

ప్రకటించిన క్రీడా విధానం కాగితాలకే పరిమితం కాకుండా ఒలంపిక్స్ పతకాలే లక్ష్యంగా క్రీడా శాఖ పని చేయాలన్న సీఎం రేవంత్ ఆలోచనల మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పనిచేయబోతుందని దీనితో స్పోర్ట్స్ అథారిటీ బాధ్యతలు మరింత పెరిగాయని ఆయన అన్నారు.

# ఇల్లెందులో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

- కేక్ కట్ చేసి సందడి చేసిన వ్యాపారుల





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్)ఆగస్టు 03,** ఇల్లెందు పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సృష్టిలో రక్తసంబంధం లేకుండా మన కోసం ఆలోచించే బంధం ఏదైనా ఉంది అంటే అది స్నేహితుడు మాత్రమే అని చెప్పవచ్చు. అలాంటి స్నేహితుల దినోత్సవాన్ని వ్యాపారులందరు ఘనంగా జరుపుకున్నారు. వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి నిర్వహించడంతో కార్యక్రమం మరింత అందంగా మారింది. ఈ సందర్భంగా మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ... స్నేహం ఒక విశిష్టమైన బంధం దీనికి ధనిక, పేద అనే తేడా ఉండదు అన్నారు. కుల, మత భేదాలను పట్టించుకోదన్నారు. బంధుత్వాన్ని మించినది స్నేహబంధం అని పేర్కొన్నారు. అలాగే ఒకరినొకరు కరచలనం చేసుకుంటూ ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకున్నారు. అనంతరం ఇల్లందు పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల సురేష్ ను ఆర్యవైశ్య మహాసభ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే పూల మొక్కను బహుమతిగా అందించి ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# స్వర్గీయ ఆవుల సోమక్కకు ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు



**సి కె న్యూస్ ప్రతినిధి:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వర్గీయ ఆవుల సోమక్కకు ఘన నివాళు లర్పించారు.మహబూబాబాద్ జిల్లా నెక్కొండ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు ఆవుల చంద్రయ్య మాతృమూర్తి సోమక్క గత నెల 24వతేదీన పరమపదించారు.ఈ సందర్భంగా ఆమె దశదిన కర్మకాండ నెక్కొండ మండలం రెడ్లవాడలో ఆదివారం జరిగింది,ఈ కార్యానికి ఎంపీ రవిచంద్ర హాజరై సోమక్క చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళు లర్పించారు.ఎంపీ రవిచంద్రతో పాటు మాజీ ఎంపీటీసీ,గొలుసు రమేష్,బోయిని నరేందర్,మూల చంద్రయ్య,గండు లక్ష్మీనారాయణ,కస్తూరి వెంకటేశ్వర్లు, వాలీబాల్ భిక్షం, ఠాకూర్ కిషన్,మాజీ సర్పంచ్ బర్ల వీరభద్రం, నాగేశ్వరరావు తదితరులు సోమక్క చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.స్వర్గీయ సోమక్క కుమారుడు చంద్రయ్య,ఆయన కుమారులు ఉమేష్,శ్రీను తదితర కుటుంబ సభ్యులను ఎంపీ వద్దిరాజు పరామర్శించి,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.

# గద్దర్ రెండో వర్ధంతి సందర్భంగా ఖమ్మం అమరవీరుల స్థూపం దగ్గర సి.డి ఆవిష్కరణ



**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రజాయుద్ధనౌక, భారత విప్లవోద్యమ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన విప్లవ గాయకుడు గద్దర్ అన్న రెండవ వర్ధంతి సందర్భంగా ప్రజా గాయకుడు పాగి వెంకన్న తన స్వీయ రచనలో " సూపర్ అన్న వ్యాధిలో ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న యాదిలో పాగి పాట " అనే పాటల సీడిని ఖమ్మం నడిబొడ్డున అమరవీరుల స్తూపం సాక్షిగా ఆవిష్కరించడం జరిగింది. ఈ పాటను " పాటతో పాగి " తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలందరూ తిలకించవచ్చని సీనియర్ జర్నలిస్టు చిర్రా రవి, బహుజన నాయకులు గొంతేటి వీరభద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు లింగాల రవి కుమార్, ముత్తమాల ప్రసాద్, దేవి రెడ్డి విజయ్, దాసరి శ్రీను, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కాల్వకట్ల జాన్, పరకాల అజయ్, బొమ్మెర ముత్యం, యంగల కుమారి, వెంకట్ నకిరికంటి, తమ్మి రవి, నలగాటి సుధాకర్ రావు, పెద్దపాక విజయ్, అద్దంకి నరసింహారావు, గుడిపల్లి పుల్లారావు, డోలక్ నరేష్, బీరెల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం



**సి కె న్యూస్ ప్రతినిధి:** మున్సిపాలిటీ ఉద్యోగ ఉపాధ్యాయ మరియు పెన్షనర్ల వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు ఎస్ విజయ్ మాట్లాడుతూ ఏధిలాపురం మున్సిపాలిటీలో ప్రజలు అనేక సమస్యలకు గురి అవుతున్నారు కనీస మౌలిక సదుపాయాలు అయిన సిసి రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు మిషన్ భగీరథ రైతు బజారు గ్రంథాలయం మినీ స్టేడియం వాకింగ్ ట్రాక్ మక్కా పురుగుల నిర్మూలన మొదలగు సమస్యలను ఈ సమావేశం నందు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎర్రమల శ్రీనివాసరావు సంఘ కార్యదర్శి మున్సిపాలిటీ పరిధిలోని కాలనీ సమస్యలను ఏకరవు పెట్టారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘ అధ్యక్షులు తెలంగాణ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ
గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వివక్షతకు గురి అయి అభివృద్ధికి నోచుకోని ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలను ఎదులాపురం పరిధిలోని 50 వెంచర్లను కలుపుతూ ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పరిచిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉంది అని గుర్తు చేశారు. ఆర్టిఐ కమిషనర్ పివీ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని ప్రజలు కనీస అవసరాలు కోరుకుంటున్నారు అందించాల్సిన బాధ్యత పాలకులది ప్రభుత్వాలది అని అవి సాధించుట కొరకు ప్రజానీకం ఉద్యోగస్తులు పోరాటాల ద్వారానే సాధించుకోవాలి అని కోరినారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు
మాట్లాడుతూ నేను పాలేరు నియోజకవర్గం నకు చెందిన వాడిని ఈ సంఘానికి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధంగా ఉంటాను మీరు ఎల్లప్పుడూ నా దగ్గరికి రావచ్చు అని చెప్పారు మక్కా పురుగుల నిర్మూలన తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఎదులపురాని మున్సిపాలిటీగా మార్చి దేశంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు రచించారు అవి పూర్తి చేస్తారు అని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు గారు, ఉద్యోగ సంఘం జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు గుంటపల్లి శ్రీనివాస్ కష్టాల సత్యనారాయణ అధ్యక్షులు కార్యదర్శులు వర్ష పుల్లయ్య రవికుమార్, మోదుగు వేలాద్రి, గౌరవ అధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు బి శోభన్ జమ్మి జయపాల్, కిషన్ నాయక్ దరావత్ రాములు ఎన్.శంకర్ కోశాధికారి గందసరి మల్లయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి వై దేవయ్య ప్రచార కార్యదర్శి పేరుమాలపల్లి శ్రీనివాసులు మహిళా కార్యదర్శి డి నాగమణి రాణి శ్రీదేవి ఉపాధ్యక్షులు కార్యదర్శులు టి వెంగళరావు మద్ది పుల్లయ్య గుండ మధుకర్ రెడ్డి తెగుళ్ల శ్రీనివాస్ గుంటి మల్లికార్జున్ జె వీరన్న వై సాయిబాబా, కిషన్ నాయక్ రాముడు నాయక్ సుంకర శ్రీనివాస్ మొదలుగువారు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు సిపిఐ అండగా ఉంటుంది

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
- సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ను సన్మానించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం



**సి కె న్యూస్ ప్రతినిధి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు చేసే పోరాటాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు.
ఇటీవల ఖమ్మం లో జరిగిన సీపీఐ పార్టీ 23వ మహా సభలో ఖమ్మం జిల్లా కార్యదర్శి గా దండి సురేష్ ను అ పార్టీ ఏకగ్రీవంగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీలోని తన స్వగృహంలో సురేష్ దంపతులను టియూ డబ్ల్యూయుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ తరపున దండి సురేష్ దంపతులకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి ఘనంగా సన్మాంచి సన్మానించారు.
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.... గత నాలుగు దాశబ్దాల కాలంగా నమ్మిన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా పని చేసిన దండి సురేష్ కు జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.జర్నలిస్టులు,
బడుగు, బలహీన వర్గాల అపరిష్కృత ప్రజాసమస్యలపై పోరాటలకు అండగా నిలవాలని ఆదినారాయణ కోరారు.
ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ నిబద్ధతో పని చేసిన తనకు జిల్లా కార్యదర్శి బాధ్యతలను పార్టీ అధిష్టానం అప్పగించడం గర్వకారణం గా ఉందన్నారు.
ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడేందుకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, 6టీవీ స్టాపర్ కలువకొలను హరీష్,, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సాయి, పాశం వెంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదు....

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- కృష్ణ, గోదావరి జిల్లాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం
- బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో అడ్డుకుంటుంది
- 22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- 95 లక్షల రేషన్ కార్డులు, 51 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం అమలు
- ముదిగొండ మండలం కమలాపురంలో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి, పెదమండవ గ్రామంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ ముదిగొండ, ఆగస్టు -03:** కృష్ణా, గోదావరి నదులలో నీటి చుక్క కూడా తెలంగాణ వాటా వదులుకునే ప్రసక్తే లేదని
డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.
రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలంలో పర్యటించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ లతో కలిసి కమలాపురం గ్రామంలో 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రైతులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు.
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉంటే, గత 20 నెలల కాలంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 10 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని అన్నారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారని అన్నారు.
నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీటి ఇబ్బంది వల్ల మనం నష్టపోతున్నామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్ట పోతుందని అన్నారు. గత పాలకులు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టు కట్టలేదని అన్నారు.
కృష్ణాపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టారని డిప్యూటీ సీఎం విమర్శించారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుండి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 30 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు.
గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ప్రాజెక్టులను నిర్మించామని ఖమ్మం జిల్లాలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు క్రింద తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లి నీళ్ళు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేస్తే గత పాలకులు వాటిని నిర్లక్ష్యం చేశారని, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒక చుక్క నీళ్ళు ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ హయంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తే నీళ్ళు క్రిందికి వెళ్ళేవి కాదని అన్నారు.
రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలని అన్నారు. సముద్రంలో పోతున్నాయని ప్రాజెక్టు కట్టుకుంటే తర్వాత నీటి పంపిణి సమయంలో నీటి కేటాయింపులు లభిస్తాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని దశలలో బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తుందని అన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని అన్నారు. ప్రజల నీటి హక్కులు కాపాడే బాధ్యత పాలకులపై ఉందని, తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడింది అని చెప్పారు.
ఆంధ్రప్రదేశ్ నాయకులు, మంత్రి లోకేష్ తెలివిగా మాట్లాడుతున్నారని, మా ప్రాజెక్టులను పూర్తి చేసిన తర్వాత వరద నీటిలో తెలంగాణ నీటి నిల్వ అవసరాలు తీర్చిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల నిర్మాణంలో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు.
పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖమ్మం జిల్లాలో 7 మండలాలు లేకుండా విభజన చట్టం జరిగిందని, ఆర్డినెన్స్ ద్వారా 7 మండలాలను ఏ.పి. లో కలుపుతుంటే స్పందించలేదని అన్నారు. చుక్క నీటి వాటాను కూడా తెలంగాణ రాష్ట్రం వదులుకోవడానికి సిద్ధంగా లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.
ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల పేద కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, వీరికి పది లక్షల రూపాయల పరిమితి గల ఆరోగ్యశ్రీ కార్డు కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ముదిగొండ మండలంలో 84 శాతం ఇండ్లకు గృహ జ్యోతి పథకం అమలు అవుతుందని అన్నారు.
మానవీయ కోణంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 22 వేల 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎస్సి ఎస్టి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేలా 104 యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందిస్తామని అన్నారు. కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాల జారీ చేశారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 10 కోట్ల రూపాయలతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గోదాముల ద్వారా రైతులు పండించే వరి, ఇతర పంటల స్టోరేజీ సమస్య తీరుతుందని అన్నారు. ఉగాది నుంచి ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నదని అన్నారు. 500 రూపాయల బోనస్ వల్ల వరి ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి గోదాములు ఖమ్మం జిల్లాలో చాలా అవసరం పడతాయని, మరింత విస్తరణ దిశగా ప్రణాళికలు తయారు చేస్తామని అన్నారు. ముదిగొండ చుట్టు పక్కల రైతులకు ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.
వేర్ హౌసింగ్ కార్పోరేషన్ ఎం.డి. లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో 51 సొంత గోడౌన్ లు ఉన్నాయని, దీంతో పాటు స్టోరేజ్ కోసం ప్రైవేట్ గోదాంలను కూడా వినియోగిస్తున్నా మని అన్నారు. ప్రతి జిల్లాలో అదనంగా గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డిమాండ్ ఉన్న చోట వెంటనే భూ కేటాయింపులు చేసుకొని అదనపు వేర్ హౌసింగ్ నిర్మిస్తున్నామని అన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం పెదమండవ గ్రామం ఎస్సీ కాలనీలో 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజలు, సాంస్కృతిక సారథి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల దినోత్సవం జరుపుకున్న పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులు



**సి కె న్యూస్ ప్రతినిధి:** స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈరోజు ఆదివారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపున్నారు ఒకరికి ఒకరు ప్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం ఫ్రెండ్ షిప్ డేగా జరుపుకుంటారని. ప్రతి సంవత్సరం స్నేహితుల దినోత్సవాన్ని ఆగష్టు 3వ తేదీన పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు జరుపుకుంటారని తెలిపారు. ఈ రోజు జీవితంలో ఆనందాన్ని నింపే అన్నిటికంటే విలువైన స్నేహానికి అంకితం చేయబడిందని. జీవితంలోని ప్రతి సుఖ దుఃఖ సమయంలో నిలబడే వ్యక్తులు స్నేహితులు మాత్రమే అని కొనియాడారు. స్నేహితుల దినోత్సవం అనేది కేవలం ఒక రోజు కాదని మనకు స్నేహితులు ఎంత ముఖ్యమో వారికి వ్యక్తపరిచే సందర్భం అంతే ముఖ్యమని అన్నారు. చిన్నతనంలో ఆటల్లో అయినా, కాలేజీ సరదా సందర్భాల్లోనైనా, ఆఫీసు కబుర్ల ససమయంలో నైనా, జీవిత పోరాటం అయినా. ఎవరైతే మనతో అడుగడుగునా అండగా నిలబతారో అతడే మనకు నిజమైన స్నేహితుడు అన్నారు.
స్నేహం వయస్సును, భాషను, కులాన్ని చూడదు ఎందుకంటే అది హృదయాలతో ఏర్పడే సంబంధం మాత్రమే. ఈ ఫ్రెండ్ షిప్ డే ఒక మంచి స్నేహితుడు మన జీవితంలోని ఒత్తిడిని ఎలా తగ్గించగలడో, కష్ట సమయాల్లో ఒక ఆశాకిరణంగా ఎలా మారగలడో, సంతోషకరమైన క్షణాలను చిరస్మరణీయంగా ఎలా మారుస్తాడో గుర్తు చేస్తుందన్నారు. ఈ స్నేహితుల దినోత్సవం వేడుక నేడు ప్రపంచవ్యా ప్తంగా జరుపుకుంటున్నప్పటికీ.
ఇది 1950లలో అమెరికాలో ప్రారంభ మైంది. 'హాల్‌మార్క్ కార్డ్స్' వ్యవస్థాపకురాలు జాయిస్ హాల్, ప్రజలు ఒకరికొకరు కృతజ్ఞతలు చెప్పుకుని, స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ సరదాగా గడపాలని భావించారని తెలియజేశారు. అలా పుట్టింది స్నేహితుల దినోత్సవమ న్నారు. అందుకే కుల మతాలు పక్కన పెట్టి అందరూ కలిసిమెలిసి స్నేహపూర్వక సంబంధాలు పెట్టుకొని జీవించాలని హితవు పలికారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్, గంగవరపు వీరభద్రం, మేడికల్ వెంకట్, పాటి శ్రీనివాస్, తమ్మినేని రంగారావు, గోళ్ల రాంబాబు, మేడబోయిన రవి, దుర్గేష్, తాళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ క్వారీలో ఘోర ప్రమాదం..

## ఆరుగురు కార్మికుల మృతి

**సి కె న్యూస్ ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లాలోని బల్లికురవ సమీపంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సత్యకృష్ణ గ్రానైట్ క్వారీలో డ్రిల్లింగ్ పనులు జరుగుతున్న సమయంలో బండరాళ్లు ఒక్కసారిగా విరిగి పడటంతో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మరికొంతమందిని తీవ్రంగా గాయపరిచింది. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ మొత్తం 16 మంది కార్మికులు పనిలో నిమగ్నమై ఉన్నారు. ఒక్కసారిగా భారీ శబ్దంతో బండరాళ్లు విరగపడి క్వారీలో గందరగోళం నెలకొంది. ప్రమాద స్థలానికి పోలీసులు చేరుకొని శిథిలాల కింద చిక్కుకున్నవారిని వెలికితీసేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, కొందరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.
మృతులంతా ఒడిశాకు చెందినవారని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటనపై బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి సహాయక చర్యలను వేగవంతం చేశారు. ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని వారు స్పష్టం చేశారు.
ఇంతలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘటనపై స్పందించారు. అధికారులను ఫోన్‌లో అడిగి వివరాలు సేకరించిన ఆయన, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తిగా దర్యాప్తు చేయాలని అధికారులకు సూచించారు.

## ప్రధాని మోదీ ఫస్ట్ ఫిమేల్ బాడీగార్డ్.. అదాసో కపేసా ఎవరు?



ఇటీవల ప్రధాని మోదీ యూకె పర్యటనలో లక్షలాది మందిని ఆకర్షించింది ఓ దృశ్యం..ఆ సీన్‌లో మోదీ వెనక ఓ మహిళ కనిపిస్తోంది. ఆమె ప్రధాని మోదీ పక్కన నిలబడి ఉన్న మహిళా బాడీగార్డ్. ఆమె పేరు అదాసో కపేసా.. ఇప్పుడు ఈమె గురించే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఓ మహిళ అత్యంత కీలక బాధ్యతలో ఉండటాన్ని చూసి నెటిజన్లు ఆశ్చర్యంతో పాటు ప్రశంసలు కురిపించారు.

**ఎవరీ అదాసో కపేసా.. ?**

అదాసో కపేసా..ప్రధాని మోదీకి తొలి ఫిమేల్ బాడీగార్డ్. అత్యున్నత స్థాయి సెక్యూరిటీ ఫోర్స్ అయిన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ లో ఈమె ఎలైట్ కమాండోగా పనిచేస్తున్నారు. ఈ బృందం ప్రధానమంత్రికి, ఆయన కుటుంబ సభ్యులకు భద్రత కల్పిస్తుంది. కఠినమైన శిక్షణ, సామర్థ్యం ఉన్నవారు మాత్రమే %ఞా+%లో భాగం కాగలుగుతారు. అదాసో కపేసా ఎంపిక భారత భద్రతా వ్యవస్థలో మహిళల పాత్రకు పెరుగుతున్న ప్రాముఖ్యతకు నిదర్శనంగా చెప్పొచ్చు.

అదాసో కపేసా..మణిపూర్ కు చెందిన ఇన్ స్ట్రక్టర్. ప్రధాని మోదీ సెక్యూరిటీ టీంలో ఉన్న మణిపూర్ నుంచి తొలి మహిళ. అంతేకాదు.. దేశంలోనే బెస్ట్ సెక్యూరిటీ ఫోర్స్ లో మొదటి మహిళ రికార్డ్ సృష్టించింది. అదాసో కపేసా..మొదట హోంమంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర సాయుధ పోలీసు దళం సశస్త్ర సీమా బల్ (%ూాదీ%)లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆమె ఉత్తరాఖండ్ లోని పిథోర్ గడ్ లో 55వ బెటాలియన్ లో సేవలందిస్తోంది. %ఞా+%లో ఆమె చేరిక దేశంలో భద్రత ,చట్ట అమలులో మహిళలు కీలక స్థానాల్లో అందిస్తున్న సేవలను సూచిస్తుంది.

## వామ్మో..ఇలా చనిపోతున్నారేంటీ.. జిమ్‌లో వర్కవుట్స్ చేస్తుండగా గుండెపోటు.. బెంగాల్ యువక్రికెటర్ మృతి




ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణాలు ఎక్కువయ్యాయి. చిన్న పిల్లలనుంచి వృద్ధుల వరకు ప్రముఖుల నుంచి సాధారణ ప్రజల వరకు వయసుతో సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్ట్ తో చనిపోతున్నారు.క్రికెట్ ఆడుతూ ఒకరు.. డ్యాన్స్ చేస్తూ ఒకరు.. కూర్చున్నవారు కూర్చున్నట్లు కూలిపోయిన సంఘటనలు మనం చూస్తున్నాం.. తాజాగా బెంగాల్ కు చెందిన యువ క్రికెటర్ కూడా గుండెపోటుతో మరణించడం ఆందోళన కలిగిస్తోంది. బెంగాల్ కు చెందిన యువ క్రికెటర్ ప్రియజిత్ జిమ్ సెషన్ లో గుండెపోటుతో మృతిచెందాడు. బెంగాల్ అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్ లో అత్యధిక పరుగులు చేసిన 22 యేళ్ల ప్రియజిత్.. బెంగాల్ తరపున రంజీ ట్రోఫీలో ఆడాలని, జాతీయ జట్టులో స్థానం సంపాదించాలని లక్ష్యంతో ఆడుతున్నాడు. క్రికెట్ లో అద్భుత ప్రతిభ కనబరస్తున్న క్రమంలో ప్రియజిత్ జీవిత ప్రయాణం అర్ధంతరంగా ముగిసింది. శు క్రవారం(అగస్టు1) ఉదయం జిమ్ లో వర్కవుట్స్ చేస్తుండగా చెమటలు పట్టి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో స్నేహితులు, బంధువులు,సహచరులు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రియజిత్ అకాల మరణం బెంగాల్ క్రికెట్ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రియజిత్ ఘోష్‌కు క్రికెట్ అంటే చాలా ఇష్టం. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరపున ఆడాలని, తరువాత భారత జట్టులోకి రావాలని కలలు కనేవారు. 2018–19 సీజన్‌లో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ నిర్వహించిన అండర్–16 ఇంటర్–డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసి గుర్తింపు పొందారు. యువక్రికెటర్ ప్రియజిత్ ఘోష్ ఆకస్మిక మరణం అలాగే ఇటీవల కాలంలో ఇలాంటి అనేక ఘటనలు యువకులలో గుండెపోటు పెరగడం పట్ల ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ మరణాలు అధిక వ్యాయామంతో గుండెపై పడే ఒత్తిడి, అప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలు,ఇతర కారణాల వల్ల సంభవిస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వ్యాయామం చేసే ముందు వైద్య సలహా తీసుకోవడం, శరీరానికి తగినంత విశ్రాంతి ఇవ్వడం చాలా ముఖ్యం అని డాక్టర్లు సూచిస్తున్నారు.

## ఇంట్లోకి వరద వస్తే... గంగమ్మ వచ్చిందని పూజించిన పోలీస్ ఆఫీసర్..

మామూలుగా ఇంట్లోకి వరద వచ్చిందంటే ఎంత కంగారు పోతాం..? ఇంట్లో సామాన్లన్నీ మునిగిపోయి, ఇల్లంతా వరద నీటితో నిండిపోయి పరిస్థితి గందరగోళంగా తయారవుతుంది. కానీ.. ఓ పోలీస్ ఆఫీసర్ మాత్రం ఇంట్లోకి వరద వస్తే.. గంగమ్మ తల్లి ఇంట్లోకి వచ్చిందని పూజలు చేశారు. యూపీలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో చంద్రదీప్ అనే పోలీస్ ఆఫీసర్ తన ఇంట్లోకి ప్రవేశించిన వరద నీటికి పూజలు చేశారు. పోలీస్ ఆఫీసర్ వరద నీటికి పాలు, పూలు అర్పించి పూజలు చేస్తున్న వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

యూపీ సహా ఉత్తర భారతదేశంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చాలా ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. ఈ క్రమంలో యూపీలోని ప్రయాగ్ రాజ్ లో చంద్రదీప్ అనే పోలీస్ ఆఫీసర్ ఇంట్లోకి వచ్చిన వరద నీటికి పూజ చేస్తున్న వీడియో ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. వరద నీటిలో ఈత కొడుతూ జై గంగా మైయా కి అంటూ నినాదాలు చేస్తున్న వీడియో నెట్టింట వైరల్ గా మారింది.ఇవాళ ఉదయం డ్యూటీకి బయలుదేరుతుండగా గంగమ్మ తల్లి మా ఇంటికి వచ్చిందని.. ఇంటి గుమ్మం దగ్గర గంగా మాతను పూజించి ఆశీస్సులు పొందానని క్యాప్షన్ తో వీడియోను షేర్ చేశారు చంద్రదీప్. చంద్రదీప్ ఇన్‌స్టాగ్రామ్ బయో ప్రకారం, అతను యూపీ పోలీస్ స్విమ్మింగ్ ఛాంపియన్ అని తెలుస్తోంది. యూపీ పోలీస్ ఛాంపియన్ స్విమ్మర్, నేషనల్ స్విమ్మర్ అని తన బయో ద్వారా తెలుస్తోంది.


# ఫ్రెండ్ షిప్ డే సాక్షిగా ఘోరం.. బెస్ట్ ఫ్రెండ్ ప్రాణం తీసిన వివాహేతర సంబంధం



ములుగు మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన ఐకేపీ కంప్యూటర్?ఆపరేటర్?హత్య కేసును పోలీసులు ఛేధించారు. శనివారం సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ విజయకుమార్ మీడియాకు వివరాలు వెల్లడించారు. ములుగు గ్రామానికి చెందిన తీగుళ్ల నెహ్రూ (35), వర్గల్ మండలం మజీద్ పల్లి గ్రామానికి చెందిన గమిలిపురం మహేశ్ ఇద్దరూ స్నేహితులు. వీరి మధ్య తరచుగా చిట్?ఫండ్?డబ్బుల లావాదేవీలు జరిగేవి.ఈ క్రమంలో మహేశ్??కు కొండపాక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో పీఈటీగా పనిచేస్తున్న నిషారాణితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇటీవల చిట్?ఫండ్? కమిషన్?డబ్బుల విషయంలో ఇద్దరి మధ్య విబేధాలు ఏర్పడడంతో మహేశ్?ఈ నెల 28న నిషారాణి వద్ద ఉన్న బంగారాన్ని మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ వర్గల్ బ్రాంచ్ వద్ద తాకట్టు పెట్టి రూ.58,600 రుణం తీసుకున్నాడు. ఆ డబ్బును అప్పులు కట్టడానికి వినియోగించుకున్నట్టు చెప్పినా ఆమె నమ్మలేదు. నెహ్రూను మధ్య వర్తిగా తీసుకురమ్మని చెప్పింది. ఈ క్రమంలో మహేశ్ అతడిని తీసుకొని నిషారాణి ఇంటికి వెళ్లగా అక్కడ నెహ్రూ ఆమె గురించి అసభ్యకరంగా మాట్లాడడంతో మహేశ్?కోపంతో అతడిపై దాడి చేశాడు.

ఇంట్లో ఉన్న వైర్?ను మెడకు చుట్టి చంపేశాడు. తర్వాత నిషారాణి తండ్రి కొమురయ్య సాయంతో డెడ్?బాడీని కారులో మద్దూరు మండలం గాగిళ్లపూర్?లో ఉన్న పొలానికి తీసుకెళ్లి దాచిపెట్టారు. తర్వాత బాడీకి రాళ్లను కట్టి పెద్ద చెరువులో పడేశారు. అనంతరం ఉబ్బని వినయ్ ఫోన్ నుంచి నెహ్రూ భార్యకు ఫేక్ కాల్ చేసి అన్న రేపు వస్తాడని చెప్పాడు. మరునాడు మహేశ్ వెళ్లి అతడి భార్యకు రూ.15000 చిట్టి డబ్బులను ఇచ్చి నెహ్రూ బాగానే ఉన్నట్లు నమ్మించడానికి ప్రయత్నించారు. మహేశ్?ఫోన్?ను కొండపోచమ్మ కెనాల్?లో పడేసి ట్రేస్?కాకుండా జాగ్రత్త పడ్డారు. ప్రధాన నిందితుడైన గమిలిపురం మహేశ్, సహ నిందితులు నిషా రాణి, ఉబ్బని వినయ్, నారదాసు కొమురయ్యను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మళ్లీ భూకంపం.. బద్దలైన అగ్నిపర్వతం.. సునామీ హెచ్చరికలు



రష్యాలో ప్రకృతి మరోసారి తన ప్రతాపాన్ని చూపించింది. ఆదివారం ఉదయం కురిల్ దీవుల ప్రాంతంలో 7.0 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ఈ విషయం జపాన్ వాతావరణ శాఖ , యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ద్వారా నిర్ధారించబడింది. భూకంపం తర్వాత రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ పలు తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది, దీంతో ఆయా ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

**భూకంపం ప్రభావం , కమ్చట్కాలో అగ్నిపర్వత విస్ఫోటనం**

భూకంపం ధాటికి పలు నగరాల్లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం గురించి ఎటువంటి సమాచారం లేదు, కానీ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ భూకంపం ప్రభావంతో, కమ్చట్కా ద్వీపకల్పంలోని క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం శనివారం అర్ధరాత్రి బద్దలైంది. దాదాపు 600 సంవత్సరాల తర్వాత ఈ అగ్నిపర్వతం తిరిగి చురుకుగా మారింది. విస్ఫోటనం కారణంగా దాదాపు 6,000 మీటర్ల ఎత్తు వరకు బూడిద ఎగసిపడింది. ఇది అక్కడి వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ప్రమాదాన్ని సూచిస్తోంది.

**మరో అగ్నిపర్వతం కూడా చురుకుగా మారింది**

క్రాషెన్నినికోవ్ తో పాటు, అదే కమ్చట్కా ద్వీపకల్పంలో ఉన్న మరో అత్యంత చురుకైన అగ్నిపర్వతం క్ల్యూచెస్కీ కూడా బద్దలైందని సమాచారం. ఈ రెండు అగ్నిపర్వతాల విస్ఫోటనం వలన రష్యాలోని ఈ ప్రాంతం , అక్కడి వాతావరణం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. గతంలో కూడా, ఇదే కమ్చట్కా ప్రాంతంలో 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించి, రష్యా, జపాన్ మరియు ఉత్తర పసిఫిక్ తీర ప్రాంతాలపై సునామీ రూపంలో తీవ్ర ప్రభావం చూపింది. నిపుణుల ప్రకారం, 2011 తర్వాత పసిఫిక్ ప్రాంతంలో నమోదైన అత్యంత తీవ్రమైన భూకంపం ఇది.

**ప్రజలకు హెచ్చరికలు**

రష్యా, జపాన్ తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు తక్షణమే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సునామీ హెచ్చరికలను తీవ్రంగా పరిగణించాలని అధికారులు సూచిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని భూ ప్రకంపనలు సంభవించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండటమే శ్రేయస్కరం.

సారాంశంగా, రష్యాలో భూకంపం , రెండు అగ్నిపర్వతాల విస్ఫోటనం ఒకేసారి సంభవించడంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. ఈ విపత్కర పరిస్థితులు అక్కడి ప్రజల జీవితాలను..వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, అధికారిక హెచ్చరికలను పాటించడం చాలా ముఖ్యం.

## పదవి నుంచి తొలగించినా.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణలో రాజకీయ వేడి నిత్యం పెరుగుతూనే ఉంది. ఈ తరుణంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశంగా మారాయి. చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తనపై వస్తున్న ఆరోపణలకు ఘాటుగా స్పందించారు.

**"పదవి మారినా నేను మారను"**

"కేంద్ర మంత్రిగా ఉన్నా లేకున్నా నేను మారను. నేను ప్రజల మనిషిని. నాపై వచ్చే అవాస్తవాలను ప్రచారం చేయొద్దని కోరుతున్నా" అంటూ బండి సంజయ్ స్పష్టంగా చెప్పారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో తనను మంత్రి పదవి నుంచి తొలగించారని, తానే రాజీనామా చేశానంటూ జరుగుతున్న ప్రచారాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. అవన్నీ అవాస్తవాలేనని ఖండించారు.

**"పదవి కోరి కాదు.. పార్టీ ఆహ్వానం ఇచ్చి ఇచ్చింది"**

బండి సంజయ్ మాట్లాడుతూ "నాకు మంత్రిత్వం కావాలని ఎప్పుడూ కోరలేదు. పార్టీ ఆహ్వానం ఇచ్చి నాకు బాధ్యతలు అప్పగించింది. భవిష్యత్తులో పార్టీ అవసరమైతే ఎక్కడైనా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా" అన్నారు. తనను టార్గెట్ చేస్తూ కొంతమంది పని లేని వారు విమర్శలు చేస్తున్నారని, కానీ తాను ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తానని హామీ ఇచ్చారు.

**"రిజర్వేషన్లపై కాంగ్రెస్ కక్షసాధింపు విధానం"**

రాజకీయంగా కీలకమైన రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావిస్తూ, బండి సంజయ్ బీసీ సామాజిక వర్గాలకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. "42 శాతం రిజర్వేషన్ ఒక వర్గానికే ఇస్తే, మిగతా వర్గాల పరిస్థితి ఏమిటి? ముస్లింలకు 10 శాతం ఇచ్చి, అదే సమయంలో బీసీలకు 42 శాతం అంటారా? ఇది వంచన కాదు ఏమిటి?" అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

**"బీజేపీ లక్ష్యం బీసీల అభ్యున్నతి"**

బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వమే బీసీలకు మేలు చేయాలన్నదే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా బీసీ వర్గానికి చెందినవాడేనని, ఆయన్ను ప్రధానిగా చేసింది బీజేపీయే అని గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం గత పదకొండు సంవత్సరాల్లో 71 లక్షల కోట్ల రూపాయలు రైతులకు అందించిందని వెల్లడించారు. తనపై విమర్శలు చేస్తున్నవారిపై స్పందిస్తూ " విమర్శలు చేయడం తగదు. నేను ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చా, ప్రజల కోసమే ఉంటా. ఒక్కొక్కరి లెక్కలు త్వరలో తేలతాయి" అని బండి సంజయ్ హెచ్చరించారు.

బండి సంజయ్ వ్యాఖ్యలు పార్టీ అంతర్గత పరిస్థితులకు, రాష్ట్ర రాజకీయాలకు ప్రాధాన్యతను చాటుతున్నాయి. పదవికి అతీతంగా ప్రజలతో మమేకమైన నాయకుడిగా కొనసాగుతానన్న ఆయన వ్యాఖ్యలు బీజేపీ వర్గాల్లో విశ్వాసాన్ని పెంచనున్నాయి. మరోవైపు, రిజర్వేషన్ అంశంపై బీసీలకు మద్దతుగా తీసుకున్న స్థానం, కాంగ్రెస్ ప్రభుత్వంపై వేసిన విమర్శలు రాజకీయ దిశలో కొత్త చర్చలకు దారి తీశాయి.

## ఉప రాష్ట్రపతిగా బీసీ నేత దక్షిణాది వారికే అవకాశం

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామా తర్వాత తదుపరి ఆ బాధ్యతలు స్వీకరించే నేత ఎవరు? అన్న చర్చ ఉత్కంఠకు దారితీస్తోంది. పార్లమెంటు ఉభయ సభల్లో ఎన్డీఏ కూటమికి సంపూర్ణ మెజార్టీ ఉండటంతో కాబోయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీజేపీ నేతను ఎంపిక చేయొచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, రాజ్ నాథ్ సింగ్ తోపాటు బిహార్ కు చెందిన పలువురు నేతల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఇక ఇదే సమయంలో బీజేపీ జాతీయ అధ్యక్ష పదవిని కూడా త్వరలో భర్తీ చేయనుండటం, బీజేపీ అధ్యక్ష పదవిని మహిళకు కేటాయించొచ్చన్న ఊహాగానాలతో ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక ఆసక్తికరంగా మారుతోంది.

ప్రస్తుతం ఉన్న సామాజిక సమీకరణల దృష్ట్యా ఉప రాష్ట్రపతిగా బీసీ నేతను ఎంపిక చేయొచ్చని తాజాగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అదీ దక్షిణాది ప్రాంతానికి చెందిన బీసీలకు అవకాశం ఇవ్వాలని సంఘ్ పరివార్ ప్రతిపాదిస్తోందని అంటున్నారు. రాజీనామా చేసిన ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ ఓబీసీ వర్గానికి చెందిన వారు. అదేవిధంగా రాష్ట్రపతిగా ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ఉన్నారు. అదేవిధంగా బీజేపీ అధికారంలోకి వచ్చాక ఒక ఎస్సీ, ఒక ఎస్టీని రాష్ట్రపతి చేసింది. ఉప రాష్ట్రపతి పదవిని గతంలో ఒకసారి అగ్రవర్ణాలకు కేటాయించగా, రెండోసారి బీసీ వర్గానికి చెందిన జగదీష్ ధన్ ఖర్ కు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో బీసీ రాజీనామా చేసిన ఉప రాష్ట్రపతి పదవిని మళ్లీ అదే వర్గానికి కేటాయించడం సముచితమంటూ బీజేపీలో అంతర్గతంగా చర్చ జరుగుతోంది.

ఇక ఉప రాష్ట్రపతి అంటే ఐదేళ్ల తర్వాత రాజకీయ విరామం తీసుకోవాల్సిందేనన్న భావనతో కేంద్రంలో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రులు వెనక్కి తగ్గుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో కూడా కేంద్ర మంత్రి వర్గంలో చక్రం తిప్పిన వెంకయ్య నాయుడును ఉప రాష్ట్రపతిని చేశారు. ఐదేళ్ల పదవీకాలం తర్వాత ఆయనను రాష్ట్రపతిగా ప్రమోట్ చేయలేదు. దీంతో ఆయన రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చిందని గుర్తు చేస్తున్నారు. ఈ కారణంతోనే జేపీ నడ్డా, రాజనాథ్ సింగ్ వంటి వారు ఉప రాష్ట్రపతి పదవిపై సముఖత వ్యక్తం చేయడం లేదని అంటున్నారు.

దీంతో ఉప రాష్ట్రపతి పదవికి తగిన బీసీ నాయకుడి ఎంపిక కోసం బీజేపీ పెద్దలు జల్లెడ పడుతున్నట్లు చెబుతున్నారు. దక్షిణాదికి చెందిన బీసీ నేతను ఎంపిక చేయాలని భావిస్తుండటంతో హరియాణా మాజీ గవర్నర్ దత్తాత్రేయ పేరు తెరపైకి వచ్చింది. ఆయన గవర్నర్ గిరీ గత నెలలోనే ముగిసింది. ఆయన స్థానంలో బీజేపీ అషిమ్ కుమార్ ఘోష్‌ను నియమించింది. దీంతో ప్రస్తుతం దత్తాత్రేయ ఏ పదవీ లేకుండా ఖాళీగా ఉన్నారు. దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేస్తే ఏకగ్రీవం అయ్యేలా సహకరిస్తామని ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో దత్తాత్రేయ పేరు ప్రముఖంగా చర్చకు వస్తోంది. అన్నిపార్టీలతో సత్సంబంధాలు ఉన్న దత్తాత్రేయకు సౌమ్యుడిగా గుర్తింపు ఉంది. అదే సమయంలో గవర్నర్ గా, కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఆయనకు కలిసివస్తోందని అంటున్నారు. అంతేకాకుండా బీజేపీ, సంఘ్‌తో దత్తాత్రేయకు చాలాకాలంగా అనుబంధం ఉంది. ఈ పరిస్థితుల్లో ఉప రాష్ట్రపతి పదవికి దత్తాత్రేయ తగిన వారు అన్న ప్రచారం వినిపిస్తోంది.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## దానం నాగేందర్ కు కష్టాలు తప్పవా? న్యాయనిపుణులు ఏమంటున్నారు?

బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపై అనర్హత కత్తి వేళ్లాడుతుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. స్పీకర్ కూడా దీనిపై స్పందిస్తూ పార్టీని ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇస్తామని తెలిపారు. దీనిపై వారితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అయితే ఇప్పుడు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో తొమ్మిది మంది పరిస్థితి వేరు. ఒక్కరి పరిస్థితి వేరుగా ఉంది. అందులో ముఖ్యంగా ఒకరికి మాత్రం అనర్హత వేటు పడే అవకాశం ఎక్కువగా ఉందని న్యాయనిపుణులు కూడా చెబుతున్నారు. అందుకే అందరి వేళ్లూ ఆయన వైపు చూపుతున్నాయి.

**శాసనసభ ఎన్నికల్లో...**

2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచిన వారిలో మొత్తం పది మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి సమక్షంలో పార్టీ కండువాను కూడా కప్పుకున్నారు. వీరంతా కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరకపోయినా వారికి మద్దతుదారులుగా నిలిచారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ లు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**పార్లమెంటుకు పోటీ చేసి...**

అయితే ఈ పది మందిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పరిస్థితి మాత్రం అనర్హత విషయంలో ఒకింత సీరియస్ గానే కనపడుతుంది. ఎందుకంటే మిగిలిన ఎమ్మెల్యే లందరూ కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పార్టీ కండువాను మాత్రమే కప్పుకున్నారు. అది పక్కన పెడితే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాత్రం బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచి 2024 లోజరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో దానం నాగేందర్ మాత్రం అడ్డంగా దొరికిపోయినట్లయింది. ఎందుకంటే ఎంపీ ఎన్నికల్లో అధికారికంగా పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు పడుతుందని అంటున్నారు. దానం మాత్రం వేటు నుంచి తప్పించుకోలేరని న్యాయనిపుణులు చెబుతున్నారు. మరి స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

# ‘చక్కని గుండె’ కోసం అమెరికా హార్ట్ అసోసియేషన్ సూచిస్తున్న ఆహారం

## గుండె జబ్బుల విషయంలో ఆహారం కీలక పాత్ర

## కొన్ని రకాల ఆహారంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ ముప్పు

## నాలుగు రకాల డైట్ నమూనాలను వెల్లడించిన యూఎస్ సంస్థ



తీసుకునే ఆహారం, జీవనశైలి గుండెపై ఎంతో ప్రభావం చూపిస్తాయి. నేడు గుండె జబ్బులు పెరిగిపోవడానికి ఆహారం విషయంలో సరైన నియమాలు పాటించకపోవడం ప్రధాన కారణం కాగా, సరైన నిద్ర లేకుండా, శారీరక వ్యాయామం లేని జీవన విధానం కూడా ప్రభావం చూపిస్తోంది. మరి ఈ క్రమంలో గుండెకు హాని చేయని ఆహారం ఏది? అన్న సందేహం ఎక్కువ మందికి వస్తుంటుంది. ఎందుకంటే ఆహారం విషయంలో ఒక్కొక్కరు ఒక్కో రకంగా చెబుతుండడంతో పెద్ద అయోమయం నెలకొంది. అందుకే అమెరికన్ హార్ట్ అసోసియేషన్ గుండె జబ్బుల రిస్క్ ను తగ్గించే పలు రకాల డైట్ వివరాలను విడుదల చేసింది.

**ఆహారం పాత్ర**

గుండె జబ్బుల విషయంలో ఆహారం పాత్ర కచ్చితంగా ఉంటుంది. మనం తీసుకునే ఆహారం రక్తపోటు నియంత్రణపై ప్రభావం చూపిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఈ రెండూ గుండె జబ్బులకు కారణమయ్యే పెద్ద సమస్యలు. కనుక రక్తపోటు, కొలెస్ట్రాల్ ను పెంచని ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**డాష్ డైట్**

డాష్ అంటే.. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్. రక్తపోటును నియంత్రణలో ఉంచేందుకు రూపొందించిన ఆహార నమూనా ఇది. ఉప్పు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలను తీసుకోవాలి. పాల ఉత్పత్తులు తీసుకోవచ్చు కానీ తక్కువ ఫ్యాట్ ఉండేవి ఎంపిక చేసుకోవాలి. లీన్ ప్రొటీన్ తీసుకోవాలి.

**పెస్కాటేరియన్ డైట్**

ఇది శాకాహారం. పండ్లు, కూరగాయలు, నట్స్, సీడ్స్, తృణ ధాన్యాలు, డైరీ ఉత్పత్తులను ఈ ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. మీట్, చికెన్ కు దూరంగా ఉండాలి. కావాలంటే చేపలను తీసుకోవచ్చు.

**మెడిటెర్రానియన్ డైట్**

ఇది మంచి సమతులాహారం. ఆరోగ్యకరమైన ఆహారంగా దీనికి గుర్తింపు కూడా లభించింది. మొక్కల ఆధారిత ఆహారం ఇది. తృణ ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, నట్స్, మూలికలు, దినుసులు, పప్పు ధాన్యాలను ఇందులో భాగంగా తీసుకోవాలి. యుగర్ట్, చీజ్, చికెన్, గుడ్లను పరిమితంగా తీసుకోవచ్చు.

**లాక్టో ఓవో వెజిటేరియన్ డైట్**

మొక్కల ఆధారిత ఆహారానికితోడు డైరీ ఉత్పత్తులు, గుడ్లను ఇందులో తీసుకోవచ్చు. గుడ్లు మినహా చికెన్, చేపలు, మీట్ ను కూడా తీసుకోకూడదు.

# డయాబెటిస్ ఉన్న వారు పుచ్చకాయ తినొచ్చా..?

## పుచ్చకాయలో గ్లైసిమిక్ ఇండెక్స్ కొంచెం ఎక్కువే

## అయినా 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్

## విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ, కేలరీలు తక్కువ

## మోస్తరుగా తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు





వేసవిలో ఎక్కువ మంది ఇష్టంగా తినే పండ్లలో పుచ్చకాయ కూడా (వాటర్ మెలాన్) ఒకటి. రుచితో పాటు అధిక శాతం నీరు ఉండే పుచ్చకాయ పోషకాల నిలయం. పుచ్చకాయలో సహజ చక్కెర పరిమాణం అధికంగా ఉంటుంది. దీంతో దీన్ని డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న వారు తినొచ్చా? అన్న సందేహం వస్తుంటుంది. దీనికి నిపుణులు పరిమితంగా తినొచ్చని సూచిస్తున్నారు. వాటర్ మెలాన్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్ ఏ, సీ, ఫైబర్ ఉండడం అనుకూలం. లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా లభిస్తుంది. ఇది కేన్సర్, గుండె జబ్బుల నుంచి రక్షణనిచ్చే యాంటీ ఆక్సిడెంట్. పుచ్చకాయలో 92 శాతం నీరే ఉంటుంది. మిగిలినది ఫైబర్. కనుక పండ్లలో ఇదొక మంచి ఎంపిక అవుతుంది. అధిక నీటి పరిమాణం వల్ల వేసవిలో శరీరంలో తగినంత నీటి పరిమాణం ఉండేందుకు ఈ పండు అనుకూలిస్తుంది. ఇందులో ఫొలేట్, పొటాషియం, ఫైటో కెమికల్స్, మినరల్స్ కూడా ఉంటాయి.

వాటర్ మెలాన్ గ్లైసిమిక్ ఇండెక్స్ 72. ప్రతీ పదార్థానికీ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే తిన్న తర్వాత ఎంత వేగంగా గ్లూకోజ్ గా మారిపోతుందన్నది ఈ ఇండెక్స్ చెబుతుంది. జీఐ 72 అంటే మోస్తరు నుంచి అధికం అని అర్థం. మధుమేహులు జీఐ తక్కువగా ఉన్నవి తీసుకుంటే మంచిది. మరి పుచ్చకాయలో జీఐ కొంచెం ఎక్కువగా ఉన్నందున తీసుకోవచ్చా? అన్న సందేహం తప్పకుండా వస్తుంది. కాకపోతే పుచ్చకాయలో 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్ అవ్వడం వల్ల, తిన్న వెంటనే అది గ్లూకోజ్ గా మారిపోదు. ఫైబర్ ఉండడం వల్ల నిదానంగానే రక్తంలోకి విడుదల అవుతుంది. అందుకని పరిమితంగా తీసుకోవడం మధుమేహులకూ మంచిదే.

# డ్రాగన్ బ్యూటీ.. అగ్గిరాజేసే అందం..!




ఒక్క సినిమా హిట్టు పడితే చాలు సినీ పరిశ్రమలో తమ ఫేట్ మారిపోతుం ది. అప్పటిదాకా సినిమాలు చేసినా కూడా ఒక్క హిట్ సినిమా వల్ల దజన్ల కొద్దీ ఛాన్స్ లు వస్తుంటాయి. ప్రస్తుతం ఇలాంటి ఫేజ్ లోనే ఉంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే సినిమాలు చేస్తున్నా కూడా అమ్మడు అంతగా పాపులర్ అవ్వలేదు. తెలుగులో ఆల్రెడీ శ్రీవిష్ణుతో అల్లూరి సినిమా చేసింది కయదు లోహార్.ఆ టైంలో అమ్మడిని అసలు ఎవరు పట్టించుకోలేదు. కానీ ప్రదీప్ రంగనాథ్ డ్రాగన్ సినిమా రిలీజైన దగ్గర నుంచి కయదు కనిపిస్తే చాలు హడావిడి చేస్తున్నారు. కయదుకి వచ్చిన ఈ క్రేజ్ ఆమెకు వరుస అవకాశాలు వచ్చేలా చేస్తున్నాయి. డ్రాగన్ సినిమాలో కయదు గ్లామర్ షో కుర్రాళ్లని ఎట్రాక్ట్ చేసింది. కయదు తెలుగులో కూడా మంచి క్రేజ్ సంపాదించింది.ప్రస్తుతం అమ్మడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో నటిస్తుంది. రవితెజ అనార్కలిలో కూడా ఉందని టాక్. ఐతే ఎలాగు సినిమా ఆఫర్లతో సూపర్ జోష్ లో ఉన్న కయదు అది చాలదు అన్నట్టుగా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా అదరగొట్టేస్తుంది. అమ్మడి ఫోటో షూట్స్ ఇలా షేర్ చేస్తే అలా వైరల్ అవుతున్నాయి.లేటెస్ట్ గా కయదు లోహర్ చంకీల డ్రెస్ లో తళతళ మెరుస్తుం ది. ఈ ఫోటో షూట్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా యి. అగ్గి రాజేస్తున్న అందం.. గుండెల్ని గుచ్చేసే చూపులతో కయదు హృదయా లను మెలిపె ట్టేస్తుం దని చెప్పొచ్చు. డ్రాగన్ ఒక్క హిట్ తోనే అమ్మడు ఈ రేంజ్ పాపులారిటీ సంపాదించగా ఇక నెక్స్ట్ అమ్మడి ఖాతాలో మరో హిట్ పడితే మాత్రం ఇక తిరుగు లేని క్రేజ్ తెచ్చుకునేలా ఉంది. తెలుగులో మాత్రం కయదుకి మంచి బజ్ ఏర్పడింది. విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో ఆమె స్పెషల్ ఎట్రాక్షన్ అవుతుందని చెప్పొచ్చు. అనుదీప్ డైరెక్షన్ లో వస్తున్న ఫంకీతో కయదు టాలీవుడ్ కి మరోసారి రీ ఎంట్రీ ఇస్తుంది.తనకు వచ్చిన ఈ క్రేజ్ ని ఎంజాయ్ చేస్తున్న కయదు రెగ్యులర్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎంటర్టైన్ చేస్తుంది. కయదు గ్లామర్ షోకి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. చూస్తుంటే అమ్మడు సౌత్ లో టాప్ రేంజ్ కి వెళ్లేలా ఉందని చెప్పొచ్చు.

## పాలక్ తివారీ బీచ్ డే లుక్‌ను అభిమానులు తగినంతగా పొందలేరు



## నేహా మాలిక్ మొనాకో మ్యాజిక్: ఓషన్ బ్లూస్



## 'ఆత్మకథ' లో బిజీగా ఉన్న సూపర్ స్టార్!



సూపర్ స్టార్ రజనీకాంత్ జీవితం తెరచిన పుస్తకం లాంటింది. కాలం మాత్రమే తనని నటుడిని.. సూపర్ స్టార్ చేసిందని రజనీకాంత్ బలంగా నమ్ముతారు. కండెక్టర్ టూ సూపర్ స్టార్ రజనీ జీవితం అందరికీ తెలిసిందే. రజనీ కన్నడిగి అయినా తమిళనాడు తన సొంత రాష్ట్రంగా మారిపోయింది. తనని సూపర్ స్టార్ గా మార్చింది తమిళ ప్రేక్షకులే. అక్కడ నుంచి ఆయనే పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. అక్కడ నుంచి గ్లోబల్ స్టార్ గా ఎదిగారు. ఓ నటుడిగా ఇలా ఎదగడం అన్నది రజనీకి మాత్రమే సాధ్యమైంది.

ఆయన నట జీవితాన్ని పక్కన బెడితే? రజనీ వ్యక్తిగతం జీవితంలో ఎంతో ఎమోషన్ తోనూ ముడిపడి ఉంది. ఆయనలో ఆధ్యాత్మక చింతనకు కారణం ఒకప్పటి జీవితం. కండెక్టర్ గా ఉన్న సమయంలో ఆయన రోజు మద్యం సేవించేవారు. మాంసం తినేవారు. ఈ రెండు లేకుండా రజనీకి రోజు గడిచేది కాదు. ఇంకా ఇలాంటి ఎన్నో విషయాలు రజనీ జీవితంలో ఉన్నాయి. తాజాగా రజనీకాంత్ తన ఆత్మకథను రాసే పనిలో ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని దర్శకుడు లోకేష్ కనగరాజ్ రివీల్ చేసారు.ప్రపంచానికి తెలియని ఎన్నో విషయాలు వ్యక్తిగతంగా రజనీకాంత్ తనతో పంచుకున్నట్లు లోకేష్ గుర్తు చేసుకున్నాడు. – కూలీ' సినిమా సెట్స్ లో ఖాళీగా ఉన్న సమయంలో ఆత్మ కథ రాసే పనిలోనే ఉండేవారు. రజనీకాంత్ జీవితం ఏదశలో ఎలా ఉండేది? అని తరుచూ అడిగే వాడిని. ఎన్నో విషయాలు పంచు కున్నారు. 42వ ఏట గురించి..

ఆ తర్వాత సంవత్సరాల్లో జరిగిన కొన్ని సంఘటనల గురించి చెప్పారు. ఈ విషయాలు ఇప్పటి వరకూ ఎవరికీ చెప్పలేదాయన. ఆ కథలు నన్నెంతగానో కదిలించాయి.

రజనీకాంత్ ప్రయాణం పోరాటాలు చాలా మందికి కనెక్ట్ అవుతాయి. ఆయన జీవితంలో ఎన్నో అవరో ధాలు..అడ్డంకులు దాటుకుని వచ్చారు. అవి ఏంటో? తెలిస్తే చాలా మందిలో స్పూర్తిని నింపుతాయి%–% అన్నారు. మరి రజనీ ఆత్మకథ పుస్తక రూపంలో ఎప్పుడు వెలువడుతుందో చూడాలి. అలాగే దీన్ని ఓ డాక్యుమెంటరీగానూ తీసే అవకాశం ఉంది.